# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 24-02-2024 | సంపుటి: 16 సంచిక: 339 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బిజెపితో సీట్ల షేరింగ్‌లో సమస్య లేదు

**కలసి పోటీచేయాలన్నదే మా లక్ష్యం**
**అమిత్ షాతో భేటీ అనంతరం కుమారస్వామి**



బెంగళూరు,ఫిబ్రవరి23: కర్ణాటక నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సీట్ల షేరింగ్ విషయంలో బీజేపీతో ఎలాంటి సమస్యలు లేవని జేడీఎస్ నేత, మాజీ

మిగతా 2లో..

## కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటుపై ఆదేశాలివ్వలేం

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీలండన్,ఫిబ్రవరి23: చిన్నారుల్లో పోషకాహారలోపం నివారించేందుకు కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్‌ను తీసుకురావడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ఆదేశాలివ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.






## మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్

**గద్దెల వద్ద కేంద్రమంత్రి ముండాతో కలసి పూజలు**
**నిలువెత్తు బంగారం సమర్పణ**
**మహాజాతరలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
**సురక్షిత త్రాగునీరు టాయిలెట్‌లో సౌకర్యం**
**354స్నాన ఘట్టాలు, మహిళా దుస్తుల మార్పిడి కంపార్ట్‌మెంట్లు**



ములుగు,ఫిబ్రవరి23: మేడారం సమక్క - సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ , కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకుని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు. దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారని తెలిపారు. 'నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు

మిగతా 2లో..

## లాస్యనందిత మృతితో బిఆర్ఎస్ షాక్

**ఇంటికి వెళ్లి పార్థివదేహానికి కెసిఆర్ నివాళి**
**పలువురు నేతలు ఇంటికి వెళ్లి కుటుంబానికి పరామర్శ**
**లాస్యనందిత మృతి తీరని లోటు**
**కుటుంబ సభ్యులకు కెటిఆర్ సంతాపం**
**లాస్యనందిత మృతికి మంత్రుల సంతాపం**
**ఆమె మృతి తీరని లోటన్న పలువురు నేతలు**

హైదరాబాద్,ఫిబ్రవరి23: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో బిఆర్ఎస్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఓ యువ ఎమ్మెల్యే మృతితో నేతలంతా షాక్‌కు గురయ్యారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత భౌతిక కాయానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులు అర్పించారు. కార్ఖానాలోని లాస్య నందిత

మిగతా స్టేట్ రౌండప్ లో

## యువ ఎమ్మెల్యే లాస్యనందిత మృత్యువాత

**ఓఆర్ఆర్‌పై రెయిలింగ్‌ను ఢీకొన్న కారు**
**వరుస ప్రమాదాలను తట్టుకున్నా వెన్నాడినమృత్యువు**
**సిఎం రేవంత్, మాజీ సిఎం కెసిఆర్ తదితరుల తీవ్ర దిగ్భ్రాంతి**
**ఎమ్మెల్యే కారు ప్రమాదంపై అనుమానాలు**
**లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు**
**లాస్యనందితకు సిఎం రేవంత్ నివాళి**
**భౌతికకాయం వద్ద పుష్పాంజలి**
**కుటుంబ సభ్యులకు ఓదార్పు**
**అధికార లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు**
**లాస్యనందితది ముమ్మాటికీ ప్రమాదమే**
**డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం**
**డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసుల వెల్లడి**
**సోషల్ మీడియా వార్తలను నమ్మొద్దని సూచన**



హైదరాబాద్,ఫిబ్రవరి23: మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓయువ మహిళానేత ప్రమాదంలో దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలను ఎదుర్కొంటూ వచ్చిన ఆమెను మృత్యువు జయిస్తూ వచ్చారు. చివరకు మృత్యువే జయించింది. కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత కన్నుమేశారు. ఎన్నో ఆశలతో తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని అసెంబ్లీలో అడుగు పెట్టిన ఆమెను మృత్యువు నిలనీయలేదు. నీవెంటే నేను అంటూ వెంటాడి చంపింది. చివరకు ఏడాదిలోపే తండ్రి దగ్గరకు లాస్య నందిత చేరుకున్నారు.

మిగతా 2లో..

## మేడారం జాతరపై కేంద్రం వివక్ష

### కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి



**అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాల్సిందే**
**ఉత్తర,దక్షిణ రాష్ట్రాల మధ్య వివక్ష సరికాదు**
**మేడారంను ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి**
**అమ్మవార్లను తృణీకరించడం వల్లనే కేసీఆర్ ఓడిపోయారు**
**27న కాంగ్రెస్ నేత ప్రియాంక చేతులమీదుగా రెండు గ్యారెంటీలు**
**మాది ప్రజాప్రభుత్వం.. ప్రజల సమస్యలే ఎజండాగా ముందుకు**
**మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న సిఎం రేవంత్**

ములుగు,ఫిబ్రవరి23: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల్లో మరో రెండింటి అమలుకు ముహూర్తం ఖరారైంది. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీలను 27న సాయంత్రం ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకాల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ హాజరవుతారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం వెళ్లి సమ్మక్క- సారలమ్మలను రేవంత్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు

మిగతా స్టేట్ రౌండప్ లో






## శరవేగంగా బుల్లెట్ ట్రైన్ పనులు

**ముంబైలో టన్నెల్ పనులు ప్రారంభించిన అశ్వినీ వైష్ణ్!**

ముంబయి,ఫిబ్రవరి23:భారత్ తొలి బుల్లెట్ ప్రాజెక్ట్ మొదటి దశ పనులు వడివడిగా జరుగుతున్నాయి. అహ్మదాబాద్-ముంబై మధ్య ప్రాజెక్ట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

మిగతా 2లో..



## ఢిల్లీ లిక్కర్‌కేసు.. కీలక మలుపు

**కేసులో నిందితురాలిగా ఎమ్మెల్సీ కవిత**
**26న విచారణకు రావాలని సిబిఐ నోటీసులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23: ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవ్రాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు అంటున్నాయి. ఇదే కేసుల ఇప్పటికే కవితను మూడుసార్లు సీబీఐ ప్రశ్నించింది. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన నోటీసులను సవరిస్తూ

మిగతా 2లో..



# సంపాదకీయం

## ఆర్థిక గడ్డు పరిస్థితులకు తోడు నిరుద్యోగం

దేశంలో ఆర్థిక గడ్డు పరిస్థితులను గట్టెక్కించే ప్రయత్నాలు సాగడం లేదు. రూపాయి విలువ క్రమంగా పడిపోతోంది. బంగారం, వెండి ధరలు సామాన్యులకు దూరంగా ఉన్నాయి. గృహనిర్మాణరంగం గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్న ధోరణి కొనసాగుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో మధ్యతరగతి వారు కనీసం ఓ ఫ్లాట్ కూడా కొనలేని దుస్థితి ఉంది. పెరుగుతున్న సిమెంట్, ఐరన్, ఇతర సామాగ్రధరలకు తోడు బిల్డర్ల దోపిడీ కారణంగా ప్రజలకు గృహం అన్నది కలలా తయారయ్యింది. ఈ పరిస్థితులను అధ్యయనం చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారు. బియ్యం ధరలు నానాటికి పెరుగుతున్నాయి. ఇబ్బడిముబ్బడిగా ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా బియ్యం ధరలు అదుపులోకి రావడం లేదు. గ్యాస్, ఇళ్లు ఇచ్చాం.. బాత్‌రూమ్‌లు కట్టించాం.. వికసిత భారత్ అంటూ ప్రకటనలతో ఊదరగొడుతున్నారు. క్షేత్రస్థాయిలో బిజెపి నేతలు మోడీ జపం చేయడం తప్ప సమస్యలను అధ్యయనం చేసి కేంద్రానికి నివేదిక ఇవ్వడం లేదు. ఇకపోతే ఉద్యోగాల కల్పన జరగడం లేదు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించే కార్యక్రమం చేయడం లేదు. ఐటి ఉద్యోగాలు ఎండమావిలా తయారయ్యాయి. ఎప్పుడు ఊడుతుందో తెలియని ఉద్యోగంతో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. ఉద్యోగాల తొలగింపులపై కంపెనీలు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొంటోంది. స్వదేశంలోనూ, విదేశంలోనూ వరుసగా ఉద్యోగాలు తొలగిస్తూ పోతున్నారు. ఉద్యోగాలను ఆఫర్ చేసి..తీరా ట్రైనింగ్ పూర్తయ్యాక సగం జీతాలే ఇస్తామంటున్న కంపెనీల నిజాయితీ ఏమిటో తెలుస్తుంది. పెరుగుతున్న ధరలతో మార్కెట్‌లో ఇప్పటికే తీవ్ర సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి ..జీతాలు కొంచెం తగ్గించి లేదా బోనస్‌లు లాంటివి ఇవ్వకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఉంటే ఆయా కంపెనీల నిజాయితీ నిలిచేది. కానీ ఉద్యోగాలు తొలగిస్తే ఆ కుటుంబాలు ఏమయిపోతాయన్న కనీస ఆలోచన లేకుండా...సామాజిక బాధ్యతను కంపెనీలు విస్మరిస్తు న్నాయి. ఉద్యోగులను తొలగిస్తూ ఐటి సంస్థలు వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తు న్నాయి. ఈ చర్య సమాజంలో తీవ్ర అశాంతికి కారణమవుతుందన్న బాధను పట్టించుకోవడం లేదు. ఆయా దేశాల ప్రభుత్వాలు కూడా వీటిని పట్టించుకోవడం లేదు. ఇకపోతే ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో అధిక సంఖ్యాకులు భారతీయులేనన్న విషయం మరింత కలవరాన్ని కలిగిస్తోంది. ఇంత జరుగుతున్న మనదేశంలో పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదు. అధికారంలో ఉంటూ దోపిడీలకు పాల్పడుతున్నారు తప్ప అభివృద్ధి గురించి, ప్రజల గురించి ఆలోచించడం లేదు. వారిని ఎలా ఆదుకోవాలో అన్న ఆలోచన చేయడం లేదు. ఉద్యోగాలు పోయిన వారికి వారు అండగా నిలుస్తారన్న ఆశా లేదు. ఓ సంస్థ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 965 కంపెనీలు 1.50లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగించాయి. 2023లో కూడా ఈ తొలగింపు ప్రక్రియ కొనసాగింది. ఇప్పటికీ తొలగిస్తూనే ఉన్నారు. ఒక్కో నెలలో రోజుకు సగటున 3 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా! అనేక చిన్నాచితక కంపెనీలతో పాటు అమెజాన్, గూగుల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ ఐటి సంస్థలు కూడా ఉద్యోగులను సాగనంపే ప్రక్రియలో పోటీ పడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాది కాలంలో భారతదేశంలో ఉద్యోగాలు పోగొట్టు కున్న టెకీల సంఖ్య 25 వేల దాకా ఉంటుందని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా వివిధ కంపెనీలు తొలగించిన వారిలో 40 శాతం మంది భారతీయులే అని వివిధ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రానున్న రోజుల్లో కోల్పోయే ఉద్యోగాల్లోనూ భారతీయులే అధికంగా ఉంటారని కూడా ఆ సంస్థలు పేర్కొంటున్నాయి. అదే జరిగితే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు పోగొట్టుకున్న భారతీయ యువత పరిస్థితి గందరగోళంగా మారింది. దీనికితోడు హెచ్1బి వీసాల నిబంధనలు వారి పరిస్థితిని మరింత అయోమయానికి గురిచేస్తున్నాయి. దీంతో వేలాదిమంది భారతీయ యువతీయువకులు దేశం కానీ దేశంలో ఉద్యోగాల వేటలో మునిగిపోయారు. ఇప్పుడిది సమాజంలో అశాంతికి కారణం కానుంది. గుడ్డిలో మెల్లలాగా వీటిలో కొన్ని సంస్థలు ముందస్తు నోటీస్‌తో పాటు, కొంత మేరకు పరిహారం ఇస్తున్నాయి. మరి కొన్ని సంస్థలు అటువంటివేమి లేకుండానే లే ఆఫ్ కాగితాన్ని చేతుల్లో పెడుతున్నాయి. వర్క్ ఫ్రం హోమ్‌లో భాగంగా ఇళ్ల దగ్గర పనిచేస్తున్న సిబ్బందిని అత్యవసర సమావేశం పేరుతో ఆఫీసుకు పిలిపిస్తున్న పలు కంపెనీలు తొలగింపు లేఖలను చేతుల్లో పెడుతున్నాయి. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. ఇలాంటి వారికోసం ఏం చేయాలో మన ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, వీరికి భృతి కల్పించడంపై చర్యలు తీసుకోవాలి. ఇది కేంద్రం బాధ్యత మాత్రమే కాదు. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఉమ్మడిగా ఆలోచన చేయాలి. ఉద్యోగాలు వెతుక్కుంటూ వెళ్లి విదేశాల్లో స్థిరపడుతున్నారని భావిస్తున్న తరుణంలో ఇక్కడి వారికి తీరని మానసిక క్షోభను తెచ్చి పెడుతోంది. సంక్షోభ నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కనీసం భరోసా ఇవ్వడం లేదు. ఆదుకుంటా మన్న ఉపశమన వాక్కులు కూడా రావడం లేదు. పెద్దసంఖ్యలో భారతీయ యువత విదేశాలలో రోడ్డున పడుతున్నా ఇంతవరకు ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించకపోవడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. దేశీయంగా కంపెనీలకు భారీగా రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఉద్యోగాల తొలగింపుపై కంపెనీలను నిలదీయాలి. కఠిననిబంధనలు విధించాలి. ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత కంపెనీలదే అని స్పష్టంగా తెలియచేయాలి. ఇష్టం వచ్చినట్లుగా తొలగిస్తే వారికి అండగా ఉన్నామన్న విషయం గుర్తు చేయాలి. ప్రభుత్వాలే ఈ బాధ్యత తీసుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం దక్కదు. విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు భరోసా కలిగించే చర్యలు చేపట్టాల్సిన పాలకులు కనీస చర్చ కూడా చేయడం లేదు. పార్లమెంటులో సమస్యలు చర్చించడం లేదు. ఈ సమయంలో ఓటర్లు రేపటి ఎన్నికల్లో పాలకులను నిలదీయాలి. ఇలాంటి సమస్యలపై చర్చ పెట్టాలి. గ్రామస్థాయిలో పార్టీల తీరును ఎండగట్టాలి.

# యువ ఎమ్మెల్యే లాస్యనందిత మృత్యువాత

మొదటిపేజీ తరువాయి..

ఇక వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత(37) శుక్రవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు పటాన్‌చెరు ఓఆర్ఆర్ వద్ద ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె పీఏ ఆకాశ్, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఎమ్మెల్యే భౌతిక కాయాన్ని పటాన్‌చెరు ఆస్పత్రికి తరలించారు. ఇటీవల ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిందే. నల్గొండలో భారాస బహిరంగసభకు హాజరై తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి సమీపంలోని చెర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారును ఆటో ఢీకొట్టింది. ఇంతలోనే మరో రోడ్డు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు. గత ఏడాది డిసెంబర్‌లో సికింద్రాబాద్‌లో ఓ కార్యక్రమానికి వెళ్లిన లాస్య లిఫ్టులో ఇరుక్కుపోయిన సంగతి తెలిసిందే. ఓవర్‌లోడ్ కారణంగా లిఫ్ట్ కిందకి పడిపోవడంతో అందులో చిక్కుకుపోయారు. ఇలా వరుస ప్రమాదాలు వెన్నాడినా బతికిబయటపడ్డారు. చివరకు జరిగిన ప్రమాదంలో ప్రాణాలు దక్కించుకోలేక పోయారు. దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. గతేడాది ఫిబ్రవరి 19న సాయన్న మృతి చెందారు. ఏడాది కాలంలోనే తండ్రి, కూతురు మృతి చెందడం.. ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. 1987లో హైదరాబాద్‌లో జన్మించిన లాస్య నందిత.. కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. 2015లో రాజకీయాల్లోకి వచ్చారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2016లో సాయన్నతోపాటు భారాసలో చేరారు. 2016-20 మధ్య కవాడిగూడ కార్పొరేటర్‌గా పనిచేశారు. 2021 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కవాడిగూడ నుంచి ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భాజపా అభ్యర్థిపై 17 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అంతలోనే ఆమె మృత్యు ఒడిని చేరడం అందరినీ కలచివేసింది. ఈ ఘటనతో బిఆర్ఎస్ సమా అధికార, విపక్ష బిజెపి నేతలు కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. లాస్యనందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నందిత తండ్రి సాయన్నతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. లాస్య నందిత మృతిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అతి పిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందారని.. రోడ్డు ప్రమాదంలో అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున ఓఆర్ఆర్ వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే, ఆమెను ఇటీవల కాలంలో వరుస ప్రమాదాలు వెంటాడాయి. 2 ప్రమాదాల్లో ఆమె బయటపడినా.. మూడోసారి ప్రమాదంలో మృత్యువు కబళించింది. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం 2023, డిసెంబర్ 24న బోయిన్పల్లి వద్ద ఆమె లిఫ్ట్ లో చిక్కుకున్నారు. అక్కడ వీఆర్ ఆస్పత్రి వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన అనంతరం లిఫ్ట్ లో కిందకు దిగుతుండగా అందులో చిక్కుకున్నారు. చాలామంది లిఫ్ట్ లోకి వెళ్లడంతో కొద్దిసేపటికి డోర్ తెరుచుకోలేదు. దీంతో లాస్య నందితతో పాటు పలువురు దాదాపు 3 గంటలు అందులోనే చిక్కుకుని ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో ఆస్పత్రి సిబ్బంది లిఫ్ట్ డోర్ బద్దలుకొట్టి ఆమెను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి



13న నల్గొండలో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో లాస్య నందిత పాల్గొన్నారు. సభ అనంతరం తిరిగి హైదరాబాద్ వస్తుండగా నార్కట్పల్లి సమీపంలోని చర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. అదే వేగంతో వెళ్లి ట్రాఫిక్ నియంత్రిస్తున్న హోంగార్డులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే తలకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఓ హోంగార్డు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో హోంగార్డుకు గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె సోదరి, ఇద్దరు గన్ మెన్లు ఉన్నారు. ప్రమాదం జరిగిన అనంతరం ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న లాస్య నందిత తన సోదరితో కలిసి మరో కారులో హైదరాబాద్ చేరుకున్నారు. నల్గొండ ప్రమాదం జరిగిన 10 రోజుల తర్వాత శుక్రవారం లాస్య నందితను మరో కారు ప్రమాదం రూపంలో మృత్యువు వెంటాడింది. గత ప్రమాదం తర్వాత ఆమె కొత్త కారు కొన్నట్లు సమాచారం. గురువారం సదాశివపేటలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన లాస్య నందిత తిరిగి వస్తుండగా శుక్రవారం తెల్లవారు జామున పటాన్ చెరు ఓఆర్ఆర్ సమీపంలో రెయిలింగ్ ను ఢీకొని ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో ఆమె పీఏ, డ్రైవర్ అయిన ఆకాశ్ తీవ్రంగా గాయపడగా.. అతన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిద్రమత్తు, అతి వేగమే కారు ప్రమాదానికి కారణంగా పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. 1987లో హైదరాబాద్ లో ఆమె జన్మించారు. కంప్యూటర్ సైన్స్ లో బీటెక్ పూర్తి చేశారు. గతేడాది, ఫిబ్రవరి 19న లాస్య నందిత తండ్రి సాయన్న మృతి చెందారు. అనంతరం ఈ టికెట్ కోసం స్థానిక నేతలు కొందరు గట్టిగా ప్రయత్నించినా.. మాజీ సీఎం కేసీఆర్ సాయన్న కుమార్తె నందితపైనే నమ్మకం ఉంచారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆమె బీఆర్ఎస్ తరఫున కంటోన్మెంట్ నుంచి పోటీ చేసి.. బిజెపి అభ్యర్థిపై 17,169 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఏడాది వ్యవధిలోనే తండ్రీకుమార్తె మృతితో వారి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. కంటోన్మెంట్ ప్రాంతంలో విషాదం నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదం దుర్మరణం పాలైన ఘటన తెలంగాణలో సంచలనం రేపుతోంది. తెల్లవారుజామునే కావడంతో ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న పూర్తి విషయాలైతే తెలియడం లేదు. కారును పూర్తిగా పరిశీలించి పోలీసులు ఇప్పుడిప్పుడే ఓ అంచనాకు వస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ కేసులో ట్విస్ట్ ఒకటి వెలుగు చూసింది. ఇప్పటి వరకూ కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొనడంతో ఇంత ఘోర ప్రమాదం జరిగిందని అంతా భావిస్తున్నారు. కానీ తాజాగా కారును పరిశీలించిన పోలీసులు కేవలం రెయిలింగ్‌ను ఢీకొనడం వల్లే ఇంత ఘోర ప్రమాదం జరగలేదన్న అంచనా కు వచ్చారు. రెయిలింగ్‌తో పాటు ముందున్న లారీని సైతం లాస్య నందిత కారు ఢీ కొట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతివేగంగా వచ్చిన కారు ముందున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు ఆనవాళ్లు కనిపించాయి. కారు బ్యానెట్ పైభాగం పూర్తిగా ధ్వంసమైంది. కారుకు ఎడమవైపు ఉన్న ముందు చక్రం సైతం పూర్తిగా ధ్వంసమైంది. మీటర్ బోర్డ్ 100 కిలోమీటర్ల స్పీడ్ వద్ద స్ట్రక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. నందిత కారు బ్యానెట్ పై భాగంలో అంటుకొని ఉన్న ఇసుక క్లూస్‌ను పోలీసులు సేకరించారు. ఔటర్ రింగ్ రోడ్డు రెయిలింగ్‌ను ఢీ కొడితే ఈ స్థాయిలో ప్రమాదం జరగకపోవచ్చని నిపుణులు అంటున్నారు. ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. లాస్య నందిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీఎంతో పాటుగా మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లాస్య నందిత భౌతికకాయానికి నివాళులర్పించారు. యువ ఎమ్మెల్యే ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఏడాదిలోపే సాయన్న, ఆమె కుమార్తె మరణించడం జీర్ణించుకోలేని విషయమని అన్నారు. శుక్రవారం తెల్లవారు జామున కారు ప్రమాదంలో లాస్య నందిత మృతి చెందిన విషయం తెలిసిందే. తలకు బలమైన గాయం, ఇంటర్నల్ బ్లీడింగ్ వల్లే లాస్య నందిత చనిపోయినట్టు పోస్టుమార్టం చేసిన వైద్యులు తెలిపారు. తరవాత లాస్యనందిత అంతిమయాత్ర ప్రారంభం కాగా బీఆర్ఎస్ నాయకులు భారీగా చేరుకున్నారు. మారేడుపల్లిలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. లాస్య నందిత పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లాస్య నందిత అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరిగాయి. ఇంటి నుంచి మారేడ్ పల్లి శ్మశాస వాటిక వరకు అంతిమయాత్ర సాగింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని.. లాస్యకు తుది వీడ్కోలు పలికారు. ఇంటి నుంచి బయలుదేరిన అంతిమయాత్రలో.. మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, మరో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు.. లాస్య పాడె మోశారు. అభిమానులు ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. లాస్య అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే లాస్య మరణం వార్త తెలిసినప్పటి నుంచి హరీశ్ రావుతోపాటు ఇతర నేతలు అన్నీ దగ్గరుండి చేశారు. పటాన్ చెరు ఆస్పత్రి నుంచి ఉస్మానియాకు రావటం.. పోస్టుమార్టం.. ఆ తర్వాత ఇంటికి తీసుకురావటం.. అంతిమ యాత్ర, అంత్యక్రియలు వరకు దగ్గరుండి పర్యవేక్షించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. లాస్య నందిత కారు డ్రైవర్ ఆకాశ్‌పై కేసు నమోదు చేసినట్లు సంగారెడ్డి జిల్లా పోలీసులు తెలిపారు. కారు ప్రమాదం ఘటనపై లాస్య నందిత సోదరి నివేదిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. డ్రైవర్ ఆకాశ్‌పై 304ఏ సెక్షన్ కింద పటాన్‌చెరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడిపాడని లాస్య సోదరి నివేదిత తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతి వేగంగా కారు నడిపి లాస్య మృతికి కారణమయ్యాడని ఆమె అన్నారు. ఈ ప్రమాద ఘటనపై సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె డ్రైవర్ ఆకాశ్(24) ఉన్నాడు. సదాశివపేటలోని దర్గాకు వెళ్లేందుకు ఎమ్మెల్యే లాస్య నందిత తన ఇంటి నుంచి శుక్రవారం తెల్లవారుజామున బయల్దేరారు. తెల్లవారుజామున 4:58 గంటల సమయంలో శామీర్‌పేట టోల్ ప్లాజా వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశించారు. సుల్తాన్‌పూర్ ఎగ్జిట్ సమీపంలో ఉదయం 5:30 గంటల సమయంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే కారు ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో లాస్య నందిత బతికే ఉన్నారు. ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. పీఏ ఆకాశ్ ఎడమకాలు విరిగిపోయింది. అతను శ్రీకర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఏఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఇది రోడ్డు ప్రమాదమే అని పోలీసులు తేల్చారు.ఎమ్మెల్యే లాస్య కారు ప్రమాదం.. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు తెల్లవారుజామున ఎమ్మెల్యే లాస్య ఇంటి నుంచి బయలుదేరినట్లు వివరించారాయన. ఆ తర్వాత 4 గంటల 58 నిమిషాలకు ఎమ్మెల్యే లాస్య కారు.. శామీర్ పేట టోల్ ప్లాజా క్రాస్ చేసినట్లు రికార్డ్ ఉందని.. అక్కడే ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కినట్లు వెల్లడించారు. అక్కడి నుంచి సుల్తాన్ పూర్ ఎగ్జిట్ సమీపంలో.. ఉదయం 5 గంటల 38 నిమిషాలకు ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే లాస్య కారు ఢీకొన్నదని.. ఆ వెంటనే పక్కనే ఉన్న రైలింగ్ ను వేగంగా ఢీకొట్టినట్లు స్పష్టం చేశారు. ప్రమాదంలో డ్రైవర్ ఆకాష్ నిర్లక్ష్యం, అతి వేగం వల్లే ఈ యాక్సిడెంట్ జరిగిందని.. ఈ ప్రమాదంలో ఎలాంటి కుట్రలు, అనుమానాలు లేవని వెల్లడించారు అడిషనల్ ఎస్పీ సంజీవరావు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యేను సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారని.. అప్పటికే ఆమె మరణించినట్లు డాక్టర్లు తెలిపినట్లు వివరించారు.

## బిజెపితో సీట్ల షేరింగ్‌లో సమస్య లేదు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను తాను, తన కుమారుడు నిఖిల్ న్యూఢిల్లీలో కలిసామని, సీట్ల షేరింగ్‌పై చర్చలు జరిపామని చెప్పారు. బీజేపీతో పొత్తుపై ఎలాంటి సమస్యలు లేవు. సీట్ల షేరింగ్ విషయంలోనూ లేవు. రాష్ట్రంలోని మొత్తం 28 సీట్లను గెలుచుకోవాలన్నదే మా కూటమి లక్ష్యం అని శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కుమారస్వామి చెప్పారు. తన సమీప బంధువు, ప్రముఖ కార్డియాక్ సర్జన్ మంజునాథ్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై అడిగినప్పుడు, మంజునాథ్‌పై అందరికీ మంచి అభిప్రాయం ఉందని, ఆయన సర్జన్‌గా రాష్ట్ర ప్రజలకు, వైద్యరంగానికి సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆ కారణంగానే ఆయనను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారని, దానిపై తామింకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న బెంగళూరు రూరల్ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా మంజూనాథ్‌ను నిలబెడతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాష్ట్రానికి నిధులను డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన ప్రసంగాన్ని కుమారస్వామి తప్పుపట్టారు. కర్ణాటక రాష్ట్రాన్ని అడుక్కుతినే రాష్ట్రంగా చేయాలని సిద్ధరామయ్య అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. కర్ణాటక సంపన్న రాష్ట్రమని, సొంతంగా టాక్స్ రెవెన్యూ ఉందని, దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రానికి ఎలాంటి నిధుల కొరత లేదన్నారు. అయితే రాష్ట్రాన్ని లూటీ చేయాలని అధికార పక్షం భావిస్తున్నందు వల్లే ఖజానా ఖాళీ అవుతోందని ఆరోపించారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఘర్షణ వైఖరిని అవలంభిస్తోందని తప్పుపట్టారు. వైద్యులు తనను విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతోనే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

## కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటుపై ఆదేశాలివ్వలేం

మొదటిపేజీ తరువాయి..

పథకాలను సమీక్షించడంపై తమకున్న అధికారాలు పరిమితమని జస్టిస్ బేలా ఎమ్ త్రివేది, పంకజ్ మిట్టల్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ చట్టం కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అమలు చేస్తున్న స్కీమ్‌లకు ప్రత్యామ్నాయంగా మరో స్కీమ్ తీసుకురావాలని తాము ఆదేశించలేమని సుప్రీంకోర్టు తెలిపింది. కాగా, గతంలో కమ్యూనిటీ కిచెన్‌లు ఏర్పాటు చేసి పిల్లల్లోపోషకాహార లోపాన్ని, ఆకలి చావులను నివారించేందుకు అవసరమైన చర్యలు జరపాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఆకలి, పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్ రూపొందించడానికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సామాజిక కార్యకర్తలు అనున్ ధావన్, ఇషాన్ సింగ్, కునాజన్ సింగ్ ప్రజా పయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. ఆకలి, పోషకాహారలోపం కారణంగా రోజూ వందల సంఖ్యలో ఐదేళ్లలోపు పిల్లలు మరణిస్తున్నారని, ఈ పరిస్థితి పౌరులు జీవించే హక్కును ఉల్లంఘిస్తోందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ఢిల్లీ లిక్కర్‌కేసు.. కీలక మలుపు

మొదటిపేజీ తరువాయి..

తాజాగా మరోసారి సీబీఐ నోటీసులిచ్చింది. దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. న్యాయమూర్తి ముందు కవిత పీఏ అశోక్ కౌశిక్ సంచలన విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. లిక్కర్ కేసులో పలువురికి ముడుపులు అందజేసినట్లు జడ్జి ముందు కౌశిక్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. కవితతో పాటు కౌశిక్‌ని కూడా నిందితుడిగా సీబీఐ పరిగణిస్తోంది. సీబీఐ గతంలో ఇదే కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వచ్చి స్టేట్‌మెంట్ తీసుకున్న విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా పలుమార్లు కవితను ప్రశ్నించింది. చివరగా గత ఏడా ది జనవరి 16న విచారణకు రావాల్సిందిగా కవితకు ఈడీ నోటీసులు జారీచేసింది. అయితే ఈడీ విచారణకు సంబంధించి సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున విచారణకు హాజరుకాలేనంటూ ఆమె లేఖ రాశారు. ఆ తర్వాత ఈడీ నుంచి కవితకు ఏ విధమైన సమాధానం రాలేదు. సుప్రీంలో పిటిషన్‌పై ఈ నెల 28న విచారణ జరగనుంది.

## మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్



మొదటిపేజీ తరువాయి..

రావడం నా అదృష్టం' అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు



పెద్ద సంఖ్యలో తరలివచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. కాగా.. సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగుతోంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఇప్పటికే గద్దెలపైకి సమక్క సారలమ్మలు చేరుకోవడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 21 నుంచి జాతర ప్రారంభమవగా.. నాలుగు రోజుల పాటు వనదేవతల జాతర జరుగనుంది. తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది. మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్యాస్నానాలు ఆచరించేందుకు గాను స్నాన ఘట్టాలతో పాటు షవర్ బాతులను ప్రభుత్వం నిర్మించింది. 6 కోట్ల 11 లక్షల రూపాయలు వ్యయంతో స్నాన ఘట్టాల మరమ్మత్తులు చేయడంతో పాటు నూతనంగా 354 స్నాన ఘట్టాలు నిర్మించడం, 132 మహిళల దుస్తుల మార్పిడి కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. జంపన వాగులో భక్తుల రక్షణార్థం 250 గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు నిరంతర త్రాగునీటి సరఫరా టాయిలెట్ల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం 13 కోట్ల యాభై లక్షలు రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది. త్రాగునీటి కోసం 6 కోట్ల రూపాయలతో 17 ఇన్ ఫిల్టరేషన్ బావుల నిర్మాణం, 495 ప్రాంతాలను గుర్తించి నిరంతరాయంగా త్రాగునీరు అందించేందుకు 5 వేల ట్యాపులను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ అంతరాయం కలగకుండా 40 జనరేటర్‌లను ఏర్పాటు చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 8400 టాయిలెట్లను 500 ప్రాంతాల్లో చేపట్టడం ద్వారా జాతరకు విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి కోసం 6కోట్ల రూపాయలతో17ఇన్ ఫిల్టరేషన్ బావుల నిర్మాణం, 495ప్రాంతాలను గుర్తించి నిరంతరాయంగా త్రాగునీరు అందించేందుకు 5వేల ట్యాపులను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ అంతరాయం కలగకుండా40జనరేటర్ లను ఏర్పాటు చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 8400టాయిలెట్లను 500ప్రాంతాల్లో చేపట్టడం ద్వారా జాతరకు విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం÷లిస్తున్నారు.

## శరవేగంగా బుల్లెట్ ట్రైన్ పనులు

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం ముంబయిలో టన్నెల్ పనుల్ని ప్రారంభించారు. ముంబయిలోని విక్రోలిలో పనుల పరిశీలన అనంతరం ఆయన ప్రాజెక్ట్ విశేషాలు వివరించారు. 'సొరంగం దాదాపు 40 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నారు. దాని లోపల రైలు గంటకు 320 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం ప్రాజెక్టుకు అడ్డంకులు సృష్టించింది. సీఎంగా ఏక్‌నాథ్ షిండే బాధ్యతలు స్వీకరించాక ప్రాజెక్టు పనుల్లో కదలిక వచ్చింది. అన్ని వైపులా ఏకకాలంలో పనులు జరుగుతున్నాయి. ఇది భారతదేశపు మొట్టమొదటి హై-స్పీడ్ కారిడార్ ప్రాజెక్ట్. తొలి దశ.. 2026 జులై-ఆగస్టు మధ్యలో సూరత్ - బిలిమోరా మధ్య అందుబాటులోకి వస్తుంది. ఈ రైల్వేలో షింకన్‌సేన్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం. ఇది ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన వ్యవస్థలలో ఒకటి' అని వైష్ణవ్ వెల్లడించారు. ముంబయి - అహ్మదాబాద్ తొలి బు÷-లలెట్ ప్రాజెక్టును ప్రధాని మోదీ, జపాన్ ప్రధాని షింజో అబే 2017 సెప్టెంబర్ 14న శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్‌కి ముంబయి-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ అని పేరు పెట్టారు. గుజరాత్ వైపు ఈ ప్రాజెక్టు నిర్మాణం దాదాపుగా పూర్తయింది. మొత్తం రూ.1.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. నిజానికి.. దీనిని 2022 నాటికే పూర్తి చేయాలని అనుకున్నారు. కానీ, భూసేకరణలో ఆటంకాలు రాకడంతో ఆలస్యం అయ్యింది. ఈ రైలు కారిడార్ పొడవు 508.17 కి.మీలు. మహారాష్ట్రలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, శిల్‌ఫాటా మధ్య 21 కిలోమీటర్ల పొడవైన సొరంగంలో భాగంగా.. 7 కిలోమీటర్ల సముద్రగర్భ రైలు సొరంగం నిర్మిస్తున్నారు. గుజరాత్‌లోని వల్సాద్ జిల్లా జరోలి గ్రామ సమీపంలో ఉన్న 350 మీటర్ల పొడవు, 12.6 మీటర్ల వ్యాసం కలిగిన మొదటి కొండ సొరంగాన్ని పూర్తి చేశారు. సూరత్‌లోని ఎన్‌హెచ్ 53పై 70 మీటర్ల పొడవు, 673 మెట్రిక్ టన్నుల బరువుతో మొదటి స్టీల్ బ్రిడ్జిని నిర్మించారు. అలాంటి 28 వంతెన నిర్మాణంలో ఉన్నాయి. ఈ రైలు సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే.. అహ్మదాబాద్ నుంచి ముంబయికి కేవలం మూడు గంటల్లోనే చేరుకోవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు"

I. క్ర.సం. 1 ఎన్ఐటి నం. & తేది: EE/R&B/PDPL/08/2023-24 Dated. 21/02/2024 పని వివరణ: పెద్దపల్లి జిల్లాలో సుల్తానాబాద్ - కాల్వశ్రీరాంపూర్ రహదారి కిమీ 0/360 నుండి 2/500, 7/400 నుండి 15/500 వరకు రహదారి భద్రత ఇంటర్‌వెన్షన్లలను అందించడం. పూర్తిచేయు కాలవ్యవధి: 0.5 నెల. క్ర.సం. 1 ఎన్ఐటి నం. & తేది: EE/R&B/PDPL/09/2023-24 Dated. 21/02/2024 పని వివరణ: పెద్దపల్లి జిల్లాలో రాయపట్నం - కోదాడ రహదారి కిమీ 18/0 నుండి 30/0 వరకు (వర్కింగ్ రీచ్ కిమీ 18/0 నుండి 22/0, 24/1 నుండి 25/2 & 28/0 నుండి 30/0 వరకు) రహదారి భద్రత ఇంటర్‌వెన్షన్లలను అందించడం. పూర్తిచేయు కాలవ్యవధి: 0.5 నెల. II.అంచనా వ్యయం (రూ.లక్షలు). 1) రూ. 10.00 లక్షలు, 2) 10.00 లక్షలు. III. బిడ్ పత్రాల తేదీ డౌన్‌లోడ్ ప్రారంభ సమయం: 22-02-2024 మ॥ 3.00 గం॥లు. IV.బిడ్‌ల స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం. 29-02-2024 వరకు మ॥ 3.30 గం॥లు. V. ప్రైస్ బిడ్ తేదీ బిడ్ల ప్రారంభం. 29-02-2024న సా. 4.00 గం.లకు. నం. 9440818089 వివరాలకు "e" procurement.gov.in లో చూడవచ్చు.

సం/- జిల్లా (ఆర్& బి) అధికారి, (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), పెద్దపల్లి జిల్లా

DIPR R.O. No. : 2798-DP/CL/ADVT/1/2023-24, Date: 23-02-2024

## తెలంగాణ రచయితల వేదిక ఎనిమిదవ రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయండి

– జిల్లా అధ్యక్షుడు నేరెళ్లహనుమంతు



నిర్మల్ ఫిబ్రవరి 23( ప్రజాజ్యోతి )

తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక విజయ పాత పాతోలోజికల్ లేబరేటరీ సమావేశ మందిరంలో తెలంగాణ రచయితల వేదిక ఎనిమిదవ రాష్ట్ర మహాసభ కరపత్రాలను గోడ ప్రతులను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్రను పోషించిన తెరవే భవిష్యత్తు కార్యక్రమాల రూపకల్పన కోసం ఇన్ని జిల్లాల తెరవే బాధ్యులు ఈనెల 25.2.2024 ఆదివారం హైదరాబా దు లోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఎనిమిదవ రాష్ట్ర మహాసభకు హాజరవుతున్నారు. నిర్మల్ జిల్లా కవులు రచయితలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నిర్మల్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల హనుమంతు కోశాధికారి పోలీస్ భీమేష్ సలహాదారుడు డాక్టర్ తుమ్మల దేవరావు. ఈసీ సభ్యులు కామారపు జగదీశ్వర్,సుమిత్ర,లావణ్య,సంపత్ నగేష్ లు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి)

ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజ న పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో నిర్వహించిన పిఎం విశ్వ కర్మ యోజన పథ కం పై పంచాయితీ కార్యదర్శు లు, ఎంపీఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం విశ్వ కర్మ యోజన పథకం పై విస్తృత అవగాహన కల్పించాల ని, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభు త్వ సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని అన్నా రు. ఈ పథకం ముఖ్యంగా కు లవృత్తి చేసుకునే వారికి ఎంత గానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద కేవ లం 5 శాతం తక్కువ వడ్డీకి రు ణం పొంద వచ్చని, సబ్సిడీ సై తం ఉంటుందని, వివిధ వృత్తు లు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వ డం ,మార్కెటింగ్ తో పా టు, నైపుణ్యాలను అభివృద్ధి చేసు కునేందుకు ఉపయోగపడు తుందని తెలిపారు. పిఎం విశ్వ కర్మ యోజన పథకం క్రింద వడ్రంగులు, కమ్మరులు, గంప లు, చాపలు, చీపురులు వంటి వివిధ పరికరాల తయారీదారు లు, బంగారం పని చేసే వారు, కుమ్మరులు, శిల్పులు, చర్మకా రులు, పాదరక్షల తయారీ దారులు, తాపీ పనివారు, క్షుర కులు (నాయీ వృత్తిదారులు), రజకులు, దర్జీలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సిఎస్ సి సెంటర్స్, గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నా రు. దరఖాస్తు చేసుకున్న వారి లో అర్హులైన వారిని ఎంపిక చేసి శిక్షణ అందించడం జరుగు తుందని తెలిపారు. మొదటి విడతలో లక్ష రూపాయలు ఋణం మంజూరు చేయడం జరుగుతుందని, నిర్ణిత సమ యంలో చెల్లించిన వారికీ తిరిగి 2 లక్షల ఋణం ఇవ్వడం జరు గుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పంచాయితీ కార్యదర్శులు, ఎంపీఓ లు గ్రామాల్లో విస్తృత అవగహన కల్పించాలని అన్నారు. నిరు ద్యోగ యువతకు ఈ పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, జిల్లా పంచాయితీ అధికారిణి శ్రీలత, ఎల్ డి ఎం భాస్కర్, ఎం ఎస్ ఎం ఈ డైరెక్ట ర్ రాజేష్ కుమార్, మెప్మా డి ఎం సి శ్రీనివాస్, సి ఎస్ సి మే నేజర్ రాహుల్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పా ల్గొన్నారు.



## ఎన్ ఆర్ ఈజీఎస్ పనులను ప్రారంభించిన జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి...



జైనథ్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23...

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం జామిని గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 8 లక్షల రూపాయల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి – వెంకట్ రెడ్డి భూమిపూజ చేసారు. సీసీరోడ్డు ,డ్రైనేజీల పనులను ప్రారంభించారు. కాంగ్రెస్



పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస్ రెడ్డి నేతృ త్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇందుకోసం దాదాపు 5కోట్లకు పైగా నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ప్రజా పాలన సాగిస్తుందన్నారు. గ్రామంలో ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్,అల్లూరి భూమ రెడ్డి,యాల్ల పోతా రెడ్డి,బాయిన్ వార్ గంగా రెడ్డి,బడాల రాజా రెడ్డి,ఎల్మ రామ్ రెడ్డి,మహాజన్ కృష్ణ,సోనేరావు,గులాబ్, అవినాష్, సోము,విట్టల్,నరేష్, విలాస్,అనిల్,స్వామి, ఇస్తారి,తానాజీ,మోహన్,షేక్ ఫరీద్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

## విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులకు అవగాహన సదస్సు

**అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సి ఎస్ సి సెంటర్లో 18 రకాల చేతి వృత్తి పథకంపై అవగాహన లో 18 సంవత్సరాలు నిండి ఉండాలి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి




నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాలాజీ హోటల్ లో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి,నరసింహ రెడ్డి, ఏంఎస్ఎంఇ అధికారి,నవీన్ కుమార్, మెప్మా పిడి సుభాష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకం పై లబ్ది దారులు సిఎస్ సి సెంటర్ లో 18 రకాల చేతి వృత్తి దారులు ఈ స్కీం కు అర్హులు,కాబట్టి వెంట నే నమోదు చేసుకోవాలి. ..... లబ్ది దారులు 18 సంవత్సరాలు నిండి వుండాలి, అదేవిధంగా వేరే కేంద్ర ప్రభుత్వ లోన్ పొంది వుండకూడదు,దీన్ని మూడు రకాలుగా విభజి ంచారు మొదటిది మున్సిపల్ కమిషనర్, పంచాయతీ సెక్రటరీ, తర్వాత కలెక్టర్ లాగిన్, బ్యాంక్ అధికారులు, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. అంతే కానీ రాజకీయ పార్టీల నాయకులకు ఎవరికి ధర కాస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు.




సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఐదు రోజుల పాటు నిర్వహించి రోజుకు 500 రూపాయల చొప్పున స్టై ఫండ్ రూపంలో, పదిహేను వేయిల రూపాయల కిట్ను అందిస్తారు. ఈ స్కీం నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుంది అర్హులు అందరు వినియోగించుకోవాలి. ఈ సదస్సులో జన సేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు మరియు లబ్ది దారులు భారీ మొత్తంలో పాల్గొన్నారు.

## నేడు మౌలాలి కి చేరనున్న...' విజయ సంకల్ప యాత్ర

**బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలి**

**కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్**



మౌలాలి, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):

నేడు (శనివారం) మౌలాలి కి విజయ సంకల్ప యాత్ర చేరుతోందని ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేం దుకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేప ట్టిన “విజయ సంకల్ప యాత్ర” కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యక ర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ...గత నాలుగు రోజుల క్రితం ప్రారంభ మైన విజయ సంకల్ప యాత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం గా కొనసాగు తోందన్నా రు. ఈ నెల 24 వ తేది శనివారం సాయంత్రం 4 గంటలకు ఉప్పల్ నియోజకవర్గం నుండి ‘విజయ సంకల్ప యాత్ర’ మల్కాజిగిరి నియోజకవర్గంలోని మౌలాలి డివి జన్ కు చేరుతుందన్నా రు. మనమందరం మౌలాలి కమాన్ దగ్గర భారీ సంఖ్యలో హాజరై విజయ సంకల్ప యాత్రకు ఘన స్వాగతం పలుకు దామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివి జన్ అధ్యక్షుడు సాయి బాబా, సీనియర్ నాయ కులు మేకల మోహన్ యాదవ్, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

**మహిళా మోర్చా నూతన కమిటీ....**

బీజేపీ మౌలాలి డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా రాధాబాయి ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శులుగా అరుణ, అరుణ కుమారి లు ఎంపికైనారు. నూతన కార్యవర్గాన్ని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భం గా వారిని శాలువతో సన్మానించారు.

## నేడు ఇచ్చోడలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం

**ముస్తాబు అయిన ఆలయం**

ఇచ్చోడ రూరల్ ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి)




శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం కళ్యాణోత్స వం నేడు ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు చా మనపల్లి సుదర్శన్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కళ్యాణం ఉత్సవం సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. రంగుల తో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహంతో ఆలయం నుండి ఇచ్చోడ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. అనంతరం స్వస్తిశ్రీ శుభకృత నామసంవ త్సర మాఘమాస శుక్ల పౌర్ణమి (నేడు )24 శనివా రం రోజున 12 గంటల ఐదు నిమిషాలకు ముఖ నక్షత్ర వృషభలగ్నసు ముహూర్తమున శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వివాహ ము శ్రీ గోవింద మాంబతో జరు గుతుందని, ఈ కల్యాణోత్సవ మునకు అందరూ పాల్గొని విజ యవంతం చేయాలని, ఆలయ కమిటీ అధ్యక్షులు చామ న పల్లి సుదర్శన్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టి లక్ష్మణ్ చారి, ఉపాధ్యక్షులు ఎం గంగయ్య కోరారు. ఈ కల్యాణోత్స వం ప్రతి ఏటా ఘనంగా జరుపు కుంటామని, ఈ సంవ త్సరం కూడా అందరూ వచ్చి ఈ కళ్యా ణ మహోత్సవంకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విశ్వకర్మ సభ్యులను కోరారు. ఈ కళ్యాణ మహోత్స వానికి అందరూ ఆహ్వానితులే అనిసంఘ సభ్యులు, విశ్వకర్మ సభ్యులు కోరారు.

## కోరిన అందరికీ ఉపాధి హామీ పని కల్పిస్తాం

– తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్

తాండూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:-

జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించే 100 రోజుల జాతీయ ఉపాధి హామీ కూలిలకు కోరిన వారందరికీ కూలి పని కల్పిస్తామని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ సూచించారు. శుక్రవారం రోజు తాండూర్ మండలం అంతారం గ్రామపంచాయతీ భవనంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో వ్యవసాయ పనులు లేని కూలీలందరికీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలి పనులు కల్పిస్తామని చెప్పారు. జాబ్ కార్డు కల్గిఉన్న కుటుంబంలో 18 సంవత్సరాలు పూర్తి అయిన వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఒక్కో కుటుంబానికి వందరోజుల అపని దినాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో రతన్ సింగ్,ఎపివో నర్సోత్తమ్ రెడ్డి . ఎంపీటీసీ శాంతయ్య, పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ ని సన్మానించిన హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు



నేరడిగొండ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి):

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ రాజ్ వీర్ ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎన్ టి రమణ అమృత్ కుమార్ లు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కులపై మండలం లోని అనేక గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని, ఈ అవగాహన కార్యక్ర మాలలో మీ సహాయ సహకారం ఉండాలని ని కోరడం జరిగిందని, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**న్యూ వెల్మల్ ఆలకొండ సంతోష్ మృతి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి



నిర్మల్ జిల్లా సోం మండలం గ్రాబీ . న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన ఆలకొండ సంతోష్ 47 వయస్సు సంబీ గత నాలుగు నెలల క్రితం తన కూతురి వివాహం చేసినాడని గత కొన్ని రోజుల నుండి మద్యానికి బానిసై అలవాటు పడిన సందర్భంలో పనిచేయకుండా ఇంట్లోనే ఖాళీగా ఉంటున్న క్రమంలో ఇతను భార్య పనిచేయకుండా ఉంటే ఎలా అని అనడం వలన తన ఇంట్లోనే మద్యం తాగుతూ మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగుల మందు తాగడం వలన మధ్యాహ్నం 2బి00 గంట లకు తాగిన వైనం తెలియగా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి తను చనిపోయినట్టు గా నిర్ధారించారని మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఫోన్ ఎస్ఐ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు

## ఎమ్మెల్యే లాస్య నందిత మరణం దురదృష్టం

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రిజోగురామన్న**

ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 23, (ప్రజా జ్యోతి)



కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో తనువు చాలించ డంతో పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నివాళి అర్పించాయి. పట్టణంలోని పార్టీ కార్యాల యంలో లాస్య నందిత చిత్ర ప టం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళి సమర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరు తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పిన్న వయసు లో నే ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకా ల మరణం చెందడం బాధాకర మని, పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ చిన్న వయసులో నే ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. లాస్య నంది త తండ్రి సాయన్నతో తనకు సత్సంబంధాలు ఉండేవని, ఆయన మృతి చెందిన తర్వాత కూతురు సైతం తనువు చాలిం చడం బాధాకరమని పేర్కొన్నా రు. పదిసార్లు విషాదాలు తన ను వెంబడించిన ఆమె ధైర్యం గా నిలబడటం జరిగిందని, చివరకు తనువు చాలించడం, తెలంగాణకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగిందన్నారు. భవిష్యత్తులో అనేక పదవులు అలంకరించి, ప్రజలకు సేవ చేయాల్సిన ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని ఆవేద న వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని కోరుతూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమం లో కౌన్సిలర్లు బండారి సతీష్, సంద నర్సింగ్, అశోక్ స్వామి, భరత్, నాయకులు విజ్జగిరి నారాయణ, రోకండ్ల రమేష్, మహిళా అధ్యక్షులు స్వరూప రాణి, కరుణ, ధమ్మపాల్, శ్రీని వాస్, రాంకుమార్, తదితరు లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల సంతాపం తెలిపిన ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటే ల్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకర విషయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసి న కార్యక్రమంలో లాస్య నందిత చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన శ్రద్ధాంజలి ఘటిం చారు. వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లా డుతూ యువ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మృతి చెందడం కంటోన్మెంట్ నియోజకవర్గానికి తీరనిలోటని పేర్కొన్నారు.



# నిలిచిన అలంపూర్ అభివృద్ధి పనులు

**టియుఎఫ్ ఐడిసి నిధులు రూ.9.50 కోట్లు**

**రెండేళ్లుగా నత్తనడకన పనులు**

అలంపూర్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. గత ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పనులు మాత్రం రెండేళ్లుగా ముందుకు సాగడం లేదని వాపోతున్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో





అంతర్గత సిసి రోడ్లు నిర్మించేందుకు టియుఎఫ్ఐడిసి నిధులు రూ.5 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించారు. 60 శాతం పనులు పూర్తయ్యాయని కాంట్రాక్టర్ కు రూ.1.67 కోట్ల బిల్లులు వచ్చాయని తెలుస్తోంది. కానీ పట్టణంలోని ఆయా కాలనీలలో సిసి రోడ్లు లేక ప్రజల అవస్థలు పడుతు న్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం ఆనాడు తవ్విన గుంతలు చాలా చోట్ల అలాగే ఉన్నాయి. ఆయా కాలనీలలో వేయాల్సిన సిసి రోడ్లు ఎప్పుడు వేస్తారని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. మెయిన్ రోడ్ లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ప్రజలు సంతోషించారు. కానీ చౌక్ బజార్ నుండి చేయాల్సిన పనులు ఆగిపోయాయి. మిగిలిన రోడ్డు పనులు ఎందుకు చేయలేదు అనే విషయం అధికారులు తెలపలేదు. గాంధీ చౌక్ నుండి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు రూ3.50 కోట్ల రూపాయలతో రోడ్డు డివైడర్ సెంటర్ లైటింగ్ డబుల్ రోడ్డు పనులను వేగవంతంగా ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులను తొలగించి పనులు ప్రారంభించారు. విశాలమైన రోడ్డు నిర్మాణం జరగడం అభివృద్ధికి తోడ్పడు తుందని ప్రజలు భావించారు. రోడ్డుకు ఇరువైపులా కంకర వేసి వదిలేశారు. ఇందులో 40 శాతం పనులు పూర్తికావడంతో 76 లక్షల రూపాయల బిల్లులు అయినా కాంట్రాక్టర్ కు డబ్బు లు రాలేదని తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న మున్సిపల్ కార్యాల యం వెనుక భాగంలో అన్ని రకాల కూరగాయలు, మాంసం విక్రయించుకునేందుకు రెండు కోట్ల రూపాయలతో ఇంటిగ్రే టెడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టారు. 50 శాతం పనులు పూర్త యిన కాంట్రాక్టర్ కు ఒక్క రూపాయి బిల్లు రాలేదని అధికా రులు చెబుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు మరికొన్ని పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తుంది. పాలకుల పనితీరు ఇలా ఉంటే అలంపూర్ ఎప్పుడు అభివృద్ధి చెందాలనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతోంది. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. రెండేళ్లుగా అభివృద్ధి పనుల్లో పురోగతి లేదు. కాంట్రాక్టర్ పనులు చేయకపోవడం అధికా రుల నిర్లక్ష్యమా, లేక చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమా అనే విషయం బోధపడటం లేదు. ఇప్పటివరకు ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తి చేసేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం అయినా దృష్టి సారించి అలంపూర్ అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వం పనులు ఆపమన్నది

**ఏఈ మేఘనాథ్ గౌడ్ :** గతంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను అన్ని నిలిపివేయాలని పైనుండి అధికారులు ఆదేశించినట్లు మున్సిపల్ ఏఈ మేఘనాథ్ గౌడ్



తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అన్ని పనులు నిలిపివేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలని అన్నారు.

## హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిది) ఫిబ్రవరి 23 :

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని / విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వా ల జిల్లాకు ఒకటి సీటు కేటాయించడం జరిగింది. గ్రామీణ షెడ్యూల్ కులాల వారి వార్షిక ఆదాయం రూ. 1. 50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రూ. రెండు లక్షలకు మించకుండా ఉండాల న్నారు. కుల ధ్రువీకరణ పత్రం విద్యార్థి పేరు మీదనే ఉండవలెను. విద్యార్థిని / విద్యార్థులు తేదీ 01.06. 2017 నుండి 31.05. 2018 మధ్య జన్మించిన వారే దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం ( ఐడిఓసి కాంప్లెక్స్) రూమ్ నెంబర్ ఎఫ్ 8, గద్వాల నందు పొందగలరు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 12. 03.2024. ఇతర వివరముల కొరకు 8309540738 నెంబర్ ను సంప్రదించగలరు. దరఖాస్తులు స్వీకరిం చుటకు చివరి తేదీ 24.02.2024, దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ 12.02.2024 , లక్కీ డిప్ తేది 15.03.2024 అని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి బి.సరోజ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే


గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 23 :



శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటో న్మెంట్ దివంగత మాజీ ఎమ్మెల్యే గద్దం సాయన్న కూతు రు కంటో న్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని, ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని ఆ భగ వంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిం చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్ పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను సన్మానించినమాజీ సింగిల్ విండో అధ్యక్షుడు,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23:



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల పట్టణ నూతన ఎస్సై విజయ భాస్కర్ ని పోలీస్ స్టేషన్ లో అయిజ మం డల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు ఆధ్వర్యంలో ఎస్సై విజయ్ భాస్కర్ ను,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి,పూల మాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.తిమప్ప,కె. రాముడు, కె.భీమన్న,కె.పరశురాముడు,కె.కృష్ణ,ఎండీ.మహిబుబ్ బాషా, కిష్టాపురం ఊరుకుంద,గ్రామ పెద్దలు,రాముడు సైన్యం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కొండపై మొక్కలు నాటిన భక్తులు

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )



జిల్లా కేంద్రంలోని అయ్య ప్ప కొండపై అయ్యప్ప స్వామి సన్నిధి అయ్యప్ప భక్తులు పూలమొక్కలను నాటా రు. మొక్కలు నాటి సహచర స్వాములకు ఆదర్శం గా నిలిచారు. ఈ కార్యక్రమం లో అ య్యప్ప మాలధారణ వేసిన భక్తులు పాల్గొనగా వారిని అయ్యప్ప సేవ సమాజం తరపున అయ్యగారు అన్వేష్, సమాజం అధ్యక్షులు భగవంత్రావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రమోద్, వెంకటరెడ్డి, రంజిత్, నగేష్ లు పాల్గొన్నారు.

## మన్నెంకొండలో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )



పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగాకుండా ఉండేదుకు తన హాయంలో పూర్తి స్థాయి వసతులు కల్పించినట్లు మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మన్యంకొండ బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శుక్రవారం మన్యంకొండ లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బస చేసేందుకు రూ. 2 కోట్ల 50 లక్షల 18 ప్రత్యేక గదుల తో వసతి గృహం నిర్మాణం చేసినట్లు చెప్పారు. కనీస అవసరాలు తీర్చుకునేందుకు భక్తులకు తాగు నీరు, కొండపైకి వెళ్లేందుకు రహదారి సరిగ్గా లేకుంటే నాలుగు లైన్ ల రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తొమ్మిది ఏండ్ల కాలంలో దశల వారీగా అభివృద్ధి చేసి భక్తులకి అవసరమైన మౌలిక వసతులను కల్పించినట్లు చెప్పారు. మన్యంకొండలో పేదింటి ఆడపిల్లల పెండ్లిలా కోసం రూ. 50 లక్షలతో హాల్ నిర్మాణం పూర్తి చేసి ఉచిత పెళ్లిళ్లు చేసినట్లు తెలిపారు. రూ. 15 కోట్లతో బడ్జెట్ హొటల్ నిర్మాణ పనులు సాగుతు న్నాయని పేర్కొన్నారు. రూ. 2 కోట్లతో అత్యాధునిక వసతులతో కల్యాణ మండపం నిర్మాణం కొనసాగుతుందన్నారు. తెలంగా ణాలో మొట్ట మొదటి రోప్ వే కోసం తన హయాంలో శంకుస్థా పన చేసినట్లు చెప్పారు. మాజీ మంత్రి వెంట గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, మన్యంకొండ దేవస్థాన చైర్మన్ మధుసూదన్, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆంజనే యులు, శ్రీకాంత్ గౌడ్, రాఘవేం దర్ గౌడ్, నర్సింహా రెడ్డి, లక్ష్మా రెడ్డి, వెంకట్ స్వామి, ఆంజనే యులు, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వేపూరు చిన్నారెడ్డి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )

జిల్లా కేంద్రంలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో శుక్ర వారం స్వర్గీయ వేపూరు చిన్నారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు జితేందర్ రెడ్డి, సిని నిర్మా త బసిరెడ్డి, సీనియర్ నాయకులు మల్లు నర్సింహా రెడ్డి, దేవేందర్ రెడ్డి, రెడ్డి సేవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

-సమావేశంలో మాట్లాడుతున్న ఇన్చార్జి ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి



మానవపాడు, (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23.

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు, సాంకేతిక సహాయకులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పై అంశాలపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్చార్జి ఎంపీ డీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. ఇట్టి సమావేశంలో అన్ని నర్సరీలలో జర్మినేషన్ 100% చేయాలని, గ్రామాల్లో లేబర్ లు కనీసం వందమంది ఉండాలని, గ్రామాలలో త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఇన్చా ర్జి ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లాలూ నాయక్, మరియు కార్యాలయ పర్యవేక్షకులు రామకృష్ణ, పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను జయప్రదం

### చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు :

పాలమూర్ మోదీ బండారి శాంతికుమార్



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )

కృష్ణమ్మ క్లస్టర్ లోని మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ముగిసిన విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలుపుతున్నట్లు పాలమూర్ మోదీ, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ పేర్కొన్నారు. ఊరుకొండ మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర ద్వారా నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు దోహదం చేసిందని పాలమూర్ మోదీ అన్నారు. ప్రజలంతా బిజెపికి ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారనేది ఈ యాత్ర ద్వారా తెలిసిపోయిందని శాంతికుమార్ గుర్తు చేశారు. ఈ సారి పాలమూర్ పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయమని శాంతికుమార్ స్పష్టం చేశారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయ్యాలి

: పాలమూర్ మోదీ బండారి శాంతికుమార్.

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )



వచ్చే లోకసభ ఎన్నికలలో పాలమూర్ పార్లమెంట్ ప్రజలు బిజెపికి ఓటు వేసి దేశ ప్రగతిలో భాగం కావాలని పాలమూర్ మోదీ బండారి శాంతి కుమార్ ఓటర్లకు పిలుపునిచ్చారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా బాలానగర్, రాజాపూర్లో జరిగిన యాత్రలో బండారి శాంతికుమార్ పాల్గొని మాట్లాడారు. పాలమూర్ అభివృద్ధి కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక నిధులను కేటాయించడం జరిగిందని పాలమూర్ మోదీ గుర్తు చేశారు. రాబోయే లోకసభ ఎన్నికలలో పాలమూర్ లో బిజెపి గెలిస్తేనే ప్రజలు ఆశించిన విధంగా వేగవంతమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని బండారి శాంతికుమార్ పేర్కొన్నారు. నరేంద్రమోదీ పాలనలో దేశం అనేక రంగాలలో ప్రగతిని సాధించిందని శాంతికుమార్ వివరించారు.

## రిసెప్షన్ వేడుకకు హజరైన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23:

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మం



డల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామానికి చెందిన, శ్రీనివాస్ రెడ్డి కుమా రుడు యుగేంధర్ రెడ్డి, ప్రియాంకల వివాహం గురువారం 22వ, తేదీన కర్నూలు జిల్లా నందికొట్కూరు పట్టణంలో జరిగింది. శుక్రవారం రిసెప్షన్ వేడుకకు గోపాల్ దిన్నె గ్రామంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజ రై,నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 20 లక్షల రూపాయల సీసీ రోడ్ పనులకు భూమి పూజ చేసిన ఎంపిటిసి



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23:

అలంపూర్ నియోజకవర్గంలో ఐజ మండలం యాపలదిన్నె గ్రామంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశనుసారంగా మురారి, సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.20 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులకు మురారి నిర్మల శ్రీనివాసరెడ్డి భూమి పూజ చేసి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విం సెంట్,మాజీ ఉప సర్పంచ్ మద్దమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు దామోదర్ రెడ్డి,కమ్మరి రామకృష్ణ, బోయ కొండన్న, దుబ్బ బజారి,ఇటిక్యాల ఆంజనేయులు,చాకలి రాముడు,కుర్వ బతుకన్న, రాఘవేంద్ర,కాంగ్రెస్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి పాఠశాలలో జరిగే పరీక్షలు ఏవి?

అలంపూర్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 23:

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని మాంటిసోరి పాఠ శాలలో విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. అవి ఏ పరీక్షలు అనే విషయం ప్రజలకు తెలియాల్సిన అవసరం పరీక్షల వివరాలు సంబంధిత అధికారులు గానీ, పాఠశాల యాజమాన్యం గానీ తెలపడం లేదు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విద్యార్థులకు పదవ తరగతి ఫైనల్ పరీక్షలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. సీబీఎస్ఇ సిలబస్ అయితే ప్రజలకు తెలియకూడదనే నిబంధన ఉన్నదా అనే ప్రశ్న తలెత్తుతుంది. విద్యా సంవత్సరం చివరిలో ఏ పరీక్షలు ప్రారంభమైనా పరీక్షల తేదీలు, ఎంతమంది విద్యార్థులు పాల్గొంటారు, ఎన్ని పాఠశాలలు అనే విషయాలు చెబుతారు. కానీ సెంట్రల్ సిలబస్ విద్యార్థుల పరీక్షల తేదీలు, విద్యార్థుల సంఖ్య, ఎన్ని పాఠశాలలు సిబిఎస్ఇ పరిధిలో ఉన్నాయో తెలపాల్సిన అవసరం సంబంధిత అధికారులపై ఉన్నది. కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నంత మాత్రాన చెప్పకూడదు అనే నియమం లేదు కదా. ఈ విషయం ఎంఈఓను అడిగితే మనకు సంబంధం లేదు పరీక్షలు తేదీలు నాకు పంపితే ఆ వివరాలు ఎస్పై కు పంపడం జరిగిందన్నారు. పాఠశాల యా జమాన్యం వారిని అడిగితే మేము ఎప్పుడూ చెప్పలేదని సమాధానం ఇచ్చా రు. సమాచారం తెలపకుండా నిర్వహించే పరీక్షలు కూడా ఉంటాయేమో.

## చీటింగ్ చేసిన వ్యక్తికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా

శాయంపేట ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి : శాయంపేట మండల నివాసి అయిన నల్లెల రమేష్ ( రౌడీ షీటర్ ) కు నాలుగు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష నాలుగువేల రూపాయల జరిమానా, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2017 సంవత్సరంలో కిసాన్ ఆగ్రో బయోటిక్ నుండి 800 అరటి మొక్కలు కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన ఆలేటి సతీష్ ఉప్పునూతల రామ్మూర్తి, కోకిల మల్లయ్య కోసం మొక్కలను తీసుకురాగా మండల కేంద్రానికి చెందిన నల్లెల రమేష్ అనే వ్యక్తి మొక్కల బండికి అడ్డుపడి వాళ్ల ఇంటికి బండి పోదు అని చెప్పి సతీష్ ను మోసం చేసి రమేష్ ఇంటి వద్ద 800 మొక్కలను దింపించుకొని వారికి ఇవ్వకపోవడంతో సతీష్ రమేష్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసు విచారణ జరిపి 420, 406,ఐపిసి ప్రకారం చీటింగ్ కేసు నమోదు చేశారు. ఛార్జ్ షీట్ ఫైల్ చేసి పరకాల కోర్టుకు పంపించారు. శుక్రవారం పరకాల మెజిస్ట్రేట్ లింగం శాలిని సాక్షులను విచారించి నల్లెల రమేష్ కి నాలుగు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష మరియు 4000 రూపాయల జరిమానా విధించారని తెలిపారు. ఇట్టి కేసులలో సాక్షులను విచారించిన ఏపీపీ రుధిర కర్రు, సాక్షులను సరైన సమయంలో కోర్టులో హాజరు పరిచి నిందితులకి శిక్షపడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన కోర్టు కానిస్టేబుల్ జె శ్రీనివాస్ ప్రసాద్ ను పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, శాయంపేట సిఐ రంజిత్ రావు, ఎస్ఐ దేవేందర్ అభినందించారు.

## మినీ మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23 కమలాపూర్ గ్రామంలోని మినీ మేడారం సమ్మక్క సారమ్మ జాతరకు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకున్న భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు



గండ్ర సత్యనారాయణ రావు. ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ అమ్మవార్ల చల్లని దీవెన భూపాలపల్లి నియోజక ప్రజల అందరిమీద ఉండాలని కోరుకున్నారు. అదేవిదంగా మల్లి వచ్చే జాతరకు ఇంకా బాగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సముద్రాల దీపరాణి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి వెంకటస్వామి, సీనియర్ నాయకులు తోట సంతోష్, బుర్ర స్వామి, అజ్మీరా బిక్షపతి,భూక్య రాజన్న, భూపాలపల్లి యూత్ అధ్యక్షుడు తోట రంజిత్, కమలాపూర్ యూత్ అధ్యక్షుడు రాకేష్, మరియు విష్ణు, రఘుపతి, రామన్న, అరుణ్,ప్రవీణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న జడ్జిు




మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి : మొగుళ్లపల్లి -ముల్కలపల్లి మినీ మేదరం జాతరను శుక్రవారం రోజున మొగుళ్లపల్లి వాస్తవ్యులు ఎలీబీనగర్ హైదరాబాద్ అదనపు ఫ్యామిలీ కోర్టు జడ్జి చిలకమారి పంచాంక్షరి దంపతులు అమ్మవార్లను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవార్ల కృప కటాక్షం ప్రజలందరిపై ఉండాలని, అందరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.

## దళితుల భూముల వద్దకు రావద్దు:ఖాజీపూర్ దళితులు ఆవేదన

**కొడంగల్ (కాడా) ప్రత్యేక అధికారికి వినతిపత్రం ఇచ్చిన ఖాజీపూర్ దళితులు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి23:నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో 127 సర్వేనెంబర్ లో గల భూమిని ప్రభుత్వం తీసుకుందామని ప్రభుత్వ కొడంగల్(కాడ) ప్రత్యేక అధికారి పరిశీలించడం జరిగింది.కాజీపూర్ లో 127 సర్వేనెంబర్ కి సంబంధించిన భూమి పేద దళిత కుటుంబాలది మేము సాగులో ఉన్నాము దయచేసి మా భూమి వద్దకు



రావద్దని కొడంగల్ (కాడ) ప్రత్యేక అధికారి వెంకటరామిరెడ్డికి ఖాజీపూర్ దళితులు రైతులు వినతిపత్రం ఇవ్వడం ఇచ్చారు.ఈ సందర్భంగా ఖాజీపూర్ సాయప్ప మాట్లాడుతూ తరతరాలుగా ఖాజీపూర్ గ్రామంలో ఉన్న 127 సర్వే నెంబరు గల భూమిని సాగు చేసుకుంటూనామి అన్నారు.మా గ్రామంలో కొందరు పెత్తందారులు దళిత భూములను ప్రభుత్వానికి అప్పగించాలని ప్రయత్నం చేస్తున్నారు అని ఆరోపించారు.కావున ప్రభుత్వం స్పందించి మా దళితుల భూముల వద్దకు రావద్దని ఖాజీపూర్ దళితులు కోరారు.ఈ కార్యక్రమంలో సాయప్ప,కృష్ణ,గోవిందు,బీములు, లాలప్ప,కాశప్ప పాల్గొన్నారు.

# 3వ సారి మేడారం మహాజాతరలో పాల్గొనడం చాలా సంతోషకరం

- తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్
- దేశంలోనే అతిపెద్ద గిరిజన మహా జాతర సందర్భంగా ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక శుభాకాంక్షలు
- కేంద్ర గిరిజన మంత్రితో కలిసి సమ్మక్క సారలమ్మ మహాజాతరలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ దంపతులు

మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): కుంభమేళా మేడారం మహాజాతరలో గవర్నర్ గా 3వ సారి పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ అన్నారు.శుక్రవారం తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ కేంద్రగిరిజన మంత్రి అర్జున్ ముండాతో కలిసి మేడారం మహాజాతరలో కొలువుతీరిన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు.మేడారం మహా జాతరలో పాల్గొనేందుకు వచ్చిన గవర్నర్ దంపతులు,గిరిజన మంత్రికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క),ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు.అనంతరం మీడియా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ ముఖ్యంగా గిరిజనులు సంతోషంగా ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని, గిరిజనులకు అతి పెద్ద పండుగ మేడారం మహా జాతరలో 3వ సారి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని గవర్నర్ తెలిపారు.తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర సందర్భంగా రాష్ట్రంలోని దేశంలోని గిరిజనులు అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు గవర్నర్ తెలిపారు. లక్షలాదిమంది భక్తులు వచ్చి అమ్మవార్లకు తమ



మొక్కులు చెల్లించు కుంటున్నారని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గవర్నర్ గా విధులు నిర్వహిస్తూ తాను సైతం 6 గిరిజన,ఆదివాసీ గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందని, ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం అవసరమైన కృషి చేస్తానని గవర్నర్ పేర్కొన్నారు.

కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా మాట్లాడుతూ..దేశఅభ్యున్నతిలో ఆదివాసీలు గిరిజనులు కీలక పాత్ర పోషిస్తున్నారని, దేశవ్యాప్తంగా దాదాపు పది కోట్ల మంది ఆదివాసీలు గిరిజనులు నివసిస్తున్నారని, ఈ మహా జాతర సందర్భంగా వారందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు.మేడారం మహా జాతరకు వచ్చి అమ్మవారు దర్శించుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజనుల సైతం మేడారం మహా జాతర గురించి తెలుసుకోవాలని, రాబోయే రోజుల్లో ఇక్కడి అమ్మవార్లను దర్శించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రులు తెలంగాణ గవర్నర్ కు కేంద్ర గిరిజన మంత్రి ను సత్కరించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రత్యేక నోడల్ అధికారులు ఆర్వి కర్ణన్,కృష్ణ ఆదిత్య, జిల్లా ఎస్పీ శబరిష్,ఇతర ఉన్నతాధికారులు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు

- సిఎం రేవంత్ రెడ్డి
- ప్రజల ఎజెండాయే మా ఎజెండాగా ప్రభుత్వ పాలన
- పాలకులు ఆధిపత్యం వహిస్తే ఓటమి తప్పదు అనేదానికి నిదర్శనం సమ్మక్క సారలమ్మ
- సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి
- 60 రోజుల్లో 25 వేల మంది యువతకు నియామక పత్రాలు అందించాం
- యువతకుకు 2 వేల కోట్లతో 65 ఐటిఐలలో శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి
- 27న ప్రియాంకగాంధీ చేతులుమీదుగా మరో రెండు గ్యారెంటీ పథకాల అమలు ప్రారంభం

మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి): సమ్మక్క సారలమ్మ అందించిన పోరాట స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గత సంవత్సరం ఫిబ్రవరి 6న హాత్ సే హాత్ జోడయాత్ర ఇక్కడి నుండే ప్రారంభించామని,అమ్మ వార్ల దయతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం సిఎం



రేవంత్ రెడ్డి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మేడారం మహా మజాతరలో కొలువు తీరిన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించారు. మేడారం మహాజాతరలో పాల్గొనేందుకు వచ్చిన సిఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క),దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మంది ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించామని,మనరాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని కోరుకున్నామని అన్నారు. మేడారం ప్రాంతం తనకు ముందునుండే వ్యక్తిగతంగా తనకు చాలా దగ్గరగా అనుబంధం ఉన్న ప్రాంతమని,సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో అనేక కార్యక్రమాలను ఇక్కడి నుంచే ప్రారంభించడం జరిగిందని, గత సంవత్సరం ఫిబ్రవరి 6న హాత్ సే హాత్ జోడో యాత్ర ఇక్కడి నుంచే ప్రారంభించామని,అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.పాలకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పేదల పక్షంగా తల్లి కూతుర్లు సమ్మక్క సారలమ్మ వీరోచిత పోరాటం చేశారని, అదేవిధంగా గత 10 సంవత్సరాల నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచడం జరిగిందని అన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేడారం మహాజాతర నిర్వహణకు 110 కోట్ల ప్రత్యేకంగా మంజూరు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.దక్షిణ కుంభమేళాగా పేరు పొంది కోటి 50 లక్షలకు పైగా భక్తులు వచ్చే



మేడారం మహాజాతరకు జాతీయ పండుగగా గుర్తించాలని,ఈ జాతరకు ప్రధానమంత్రి సైతం పాల్గొనాలని,ఆ దిశగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృషి చేయాలని సిఎం రేవంత్ కోరారు. ఆడబిడ్డలకు ప్రయాణ ఖర్చులు ఉండకుండా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇప్పటి వరకు దాదాపు 18 కోట్ల జీరో టికెట్స్ మహిళలకు ఉచిత ప్రయాణం కింద అందించామని అన్నారు. మేడారం మహా జాతర కోసం 6,000 బస్సులు ప్రత్యేకంగా వేయడం జరిగిందని, ఇందులో సైతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని అన్నారు.ప్రభుత్వ పాలన చేపట్టిన 60 రోజుల వ్యవధిలో 25వేల మంది యువతకు నియామక పత్రాలు అందించామని, మార్చి 2న లాల్ బహదూర్ స్టేడియంలో మరో 6 వేల మంది యువతకు నియామక పత్రాలు అందజేస్తామని సిఎం తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారికి ప్రైవేటు సెక్టార్ లో మంచి ఉపాధి అవకాశాలు లభించే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 65 ఐటిఐలను రెండు వేల కోట్ల ఖర్చుతో నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు.నూతన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజల



సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించలేక పోయినప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను వింటుంది వాటిని పరిష్కరిస్తుందని నమ్మకాన్ని ప్రజలలో కల్పించామని, ప్రజల ఎజెండాయే మా ఎజెండాగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఫిబ్రవరి 27న మరో రెండు గ్యారెంటీల అమలును ప్రారంభిస్తామని, ప్రియాంక గాంధీ చేతుల మీదుగా పేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల గృహ వినియోగానికి ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభిస్తామని సిఎం తెలిపారు.మేడారం మహా జాతర తర్వాత ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంత్రులచే కమిటి ఏర్పాటు చేస్తామని, ఇక్కడ ఉన్న ఆదివాసి గిరిజనులతో సంప్రదించి వారి సంప్రదాయాల ప్రకారం శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సిఎం రేవంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క),టూరిజం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,సమాచార పౌర సంబంధాలు,రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ మురళి నాయక్,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,జాతర ప్రత్యేక అధికారులు శరత్, ఆర్వీ కర్ణన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐటిడిఏ పిఓ అంకిత్,ఎస్పీ శబరిష్ తదితరులు ఉన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన తుఫాన్ వాహనం

వాజేడు, ప్రజాజ్యోతి: ఆగి ఉన్న లారీని తుఫాన్ వాహనం ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన వాజేడు మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చత్తీస్ ఘడ్ నుండి హైదరాబాద్ వెళ్తున్న ఐరన్ లోడ్ లారీ వాజేడు మండలంలోని పాయబాట్ల గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని వెనుకనుంచి చెరుకూరు నుండి ఏటూరునాగారం వైపు వెళ్తున్న ప్రైవేట్ తుఫాన్ వాహనం ఢీ కొనడంతో తుఫాన్ వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన మిలకపల్లి గ్రామానికి చెందిన పరాట సురేష్(15), పేరూరు పోలీస్ స్టేషన్ లో సిఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.పెరుమల్(50) అక్కడికక్కడే మృతి చెందగా చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని మద్దెడు పరిధిలో గల ఆయిపేట గ్రామానికి చెందిన డ్రైవర్ జవ్వ వెంకటేష్ కు తీవ్రగాయాలవ్వడంతో సమాచారం తెలుసుకున్న వెంకటాపురం సర్కిల్ సిఐ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన



స్థలానికి చేరుకొని 108 సహాయంతో ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడి నుండి మెరుగైన వైద్యం కొరకు వరంగల్ యంజీఎం కు తరలించారు. అలాగే మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం వైద్యశాలకు తరలించారు.

## మాదిగల ఐక్య సంక్షేమ సంఘం మండల కన్వీనర్ గా చిర్ర రాజు మాదిగ

సంగెం, ఫిబ్రవరి 23,(ప్రజా జ్యోతి) మాదిగల ఐక్య సంక్షేమ సంఘం మండల కన్వీనర్ గా మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాజు మాదిగను నియమిస్తూ నియామక పత్రాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి



సూరారపు నిరంజన్ మాదిగ మండల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాదిగ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న మాదిగలంతా పార్టీల కతీతంగా ఒకే తాటిపై తీసుకువచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలన్నారు. మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మాదిగ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసునూరి భాస్కర్ మాదిగ, పరికి యాకయ్య మాదిగ, దయాకర్ మాదిగ, చిర్ర ఏలియా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) మహాదేవ్ పూర్ మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు తడకల



రమేష్ తల్లి లక్ష్మి ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని నియోజకవర్గ భిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తు వారిని కఠినంగా శిక్షించాలని బిసి సంక్షేమ



సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ అన్నారు. ఉడత బాబు అనే వ్యక్తి జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే మహనీయుల విగ్రహాలను గొడ్డలితో ధ్వంసం చేస్తుండగా గ్రామస్తులు గుర్తించి ధ్వంసం చేస్తున్న ఉడుతబాబు అనే వ్యక్తిని పట్టుకొని చితకబాది గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరిపి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసిన ఉడత బాపును కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంత కానీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు

కాళేశ్వరం ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి



కొప్పుల ఈశ్వర్, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి అర్చక స్వాములు రాజగోపురం నుండి ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు.అనంతరం ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు,ఆలయ సిబ్బంది మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై ఏడుకొండలు**

**షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు**

తుంగతుర్తి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఉన్నత చదువులు చదువుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తుంగతుర్తి ఎస్సై ఏడుకొండలు అన్నారు. జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సూచన మేరకు అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డీఎస్పీ జి రవి





ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ఏడుకొండలు నియోజకవర్గ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాలలో కళాశాలలో శుక్రవారం షీ టీమ్స్,సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు పోలీస్ కళా బృందం చే షీ టీమ్స్ మహిళల భద్రత,రక్షణ,100 డయల్, సోషల్ మీడియా ఓటిపి ఫ్రాడ్స్ సైబర్ నేరాలు భరోసా సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి వివరిస్తూ విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట,పాటల ద్వారా కళాశాల విద్యార్థి, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోని తల్లిదండ్రులకు, గ్రామానికి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విజయ్, మరియు పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో దేవిరెడ్డి బ్రదర్స్ అన్నదానం

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా నాలుగు రోజులపాటు జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వస్తున్న భక్తులకు అదే గ్రామానికి చెందిన దేవిరెడ్డి బ్రదర్స్ అన్నదాన కార్యక్రమం



జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా అన్నదాతలు దేవిరెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరలో అన్నదానం చేయడం మాకు చాల సంతోషంగా ఉందని అన్నారు. జాతర జరుగుతున్న అన్ని రోజులలో మా దేవిరెడ్డి అన్నదమ్ములం అందరం కలిసి ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి వారి కుటుంబ సభ్యులు లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, లింగారెడ్డి ,సైదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి, రంగారెడ్డి, అంజమ్మ వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని జరిపిస్తున్నారు.

## నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థలో మూడో వార్షికోత్సవ సంబరాలు

నాంపల్లి,ఫిబ్రవరి,23(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోనీ స్థానిక గాంధీజీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 3వ వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గాంధీజీ



విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. అదే విధంగా జబర్దస్త్ కామెడీ నటులు గడ్డం నవీన్, రాజమౌళి, పటాస్, ప్రవీణ్ లు వస్తున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరవుతున్నారని అన్నారు. 3వ వార్షికోత్సవ వేడుకలలో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన నాట్య విన్యాసాలను ప్రదర్శించనున్నారని, కావున విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, స్థానికులందరూ అధిక సంఖ్యలో ఇట్టి కార్యక్రమానికి హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని కోరారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ పై దృష్టి సారించిన ప్రభుత్వం

**నేడు పవర్ ప్లాంట్ పరిశీలనకు వస్తున్న ఉప ముఖ్యమంత్రి బట్టీ,మంత్రులుఉత్తమ్, కోమటిరెడ్డి**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23, ( ప్రజా జ్యోతి ):

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పరిశీలించేందుకు నేడు(శనివారం ) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రి మల్లు బట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు రానున్నట్లు శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. భారీ వ్యయం సుమారు 36 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నిర్మాణం జరుగుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టారు. ఈ ప్లాంట్ లో గత ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేల మొదలు అవినీతికి పాల్పడి వేలకోట్ల రూపాయలు దండుకున్నారని కాంగ్రెస్ నాయకులు అనేక సందర్భాల్లో ఆరోపిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్లాంటు భవితవ్యం ఏమిటనేదానిపై అనేక అపోహలు ఏర్పడ్డాయి. కేంద్ర పర్యావరణ శాఖ గతంలో ఇచ్చిన అనుమతులు రద్దుచేసి, తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలన్న నేపథ్యంలో ఈనెల 20వ తారీకున రెండవ విడత ప్రజాభిప్రాయ సేకరణ కూడా నిర్వహించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరుకానున్నారని పుకార్లు కూడా వ్యాపించాయి. కాగా ప్రజాభిప్రాయ సేకరణ సజావుగా ముగిసిన రెండవ రోజు ఉప ముఖ్యమంత్రి సహా మంత్రులు కూడా ప్లాంట్ పరిశీలనకు రావడం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎనిమిది గంటలకు హైదరాబాదు నుండి బయలుదేరిన మంత్రులు 10:30 గంటలకు దామరచర్ల మండల కేంద్రంలో అధికారులను, అనధికారులను కలుసుకోనున్నారని, 10: 45 కు వై టి పి



ఎస్ కు చేరుకొని ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిగా పరిశీలిస్తారనితెలిపారు. మధ్యాహ్నం1:00గంటకు టీఎస్ జెన్కో, నిర్మాణ సంస్థ బీహెచ్ఈఎల్ సమీక్షా సమావేశం నిర్వహిస్తారని అధికారిక ప్రకటనలో తెలిపారు.



## గ్రామ సమస్యలపై ప్రశ్నించిన ప్రజలను పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ .

**-సస్పెండ్ చేయాలని డిమాండ్.**

మునగాల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):-

మునగాల మండలం కొక్కిరేణి ఙ గ్రామంలో నీటి సమస్య ఉందని దానిని వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని గ్రామ ప్రజలు ప్రశ్నించగా నాకు ఎలాంటి సంబంధం లేదని ఏదైనా ఉంటే కార్యదర్శితో మాట్లాడుకోగలరు అని వెళ్లిపోయిన ప్రత్యేక అధికారిని సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజలు కోరారు. వివరాల్లోకి వెళితే మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన ప్రత్యేక అధికారి ఎన్ఎస్పి ఏఈ నరసింహమూర్తి గ్రామపంచాయతీలో ఉండగా గ్రామంలోని కొందరు గ్రామస్తులు గ్రామపంచాయతీకి వెళ్లి గ్రామంలో నీటి సమస్య ఉన్నదని దాని వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారిని కోరగా ఆయన సరైన సమాధానం చెప్పకపోవడంతో పాటు దురుసుగా ప్రవర్తిస్తూ నాకు ఎలాంటి సంబంధం లేదని ఏదైనా ఉంటే గ్రామ కార్యదర్శి తో మాట్లాడుకోండి అని అంటూ వెళ్లిపోయిన సంఘటన చోటు చేసుకుంది. ఇలాంటి ప్రత్యేక అధికారిపై వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజలు కోరారు.

## మైనారిటీ గురుకుల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

భువనగిరి,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి మరియు ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు,శుక్రవారం రోజున



కాంగ్రెస్ పార్టీ,భువనగిరి పట్టణ ఉపాధ్యక్షులు ఎండి బాబా సహకారంతో పరీక్షల ప్యాడ్లు మరియు పెన్నులు అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంధ్ర శ్రీకాంత్, శేక్.హమీద్ పాశ,మాట్లాడుతూ విధ్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులు,తమకు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని,నెరవేర్చుకోవడానికి కష్టపడి చదవాలని ఈ సందర్భంగా కోరారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు పరీక్ష సమయంలో నూతన ఉత్సాహం నింపిన వారవు తామని తెలిపారు. విద్యార్థి దశ నుండి,ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి,ఉండాలని, అలాగే విద్యార్థు లందరూ, చక్కగా చదువుకొని పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధిం చాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో వార్డెన్ ఎండి.శానుర్,ఉపాద్యాయులు రమేష్,నవీన్,భిక్షపతి, మురళీమోహన్,తులసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్

మునగాల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):-


బరకత్ గూడెం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కే. మహేందర్ కుమార్ దేవాలయాన్ని సందర్శించడం జరిగింది. స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించాలని ఎలాంటి అసౌకర్యాలు భక్తులకు మరియు ప్రజలకు కలగకుండా ఏర్పాట్లు చేయాలని దేవాలయ నూతన కమిటీని మరియు ఆలయ అర్చకులు తెలియజేయడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, ప్రశాంత్ అయ్యగారు, సముద్రాల నరసింహ చార్యులు ఆలయ ఈవో చలపతి, దేవస్థాన కమిటీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్ గారు ధర్మకర్త బోనాల శ్రీధర్ గారు పాల్గొన్నారుగ్రామ పెద్దలు ఓరుగంటి రవి గారు ,కాలే సామేలు, గడ్డం చంద్రారెడ్డి గారు,రణబోతు వీరారెడ్డి బోళ్ల రంగారెడ్డి, శీను , వీరయ్య, కరుణాకర్ రెడ్డి



## నాగార్జునసాగర్ జలాశయంలో నీటికుక్కల స్వైరవిహారం

నిడమనూరు,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):

నాగార్జునసాగర్ జలాశయాల్లో కలియదిరుగుతూన నీటి కుక్కలు వీక్షకులకు కనువిందు చేస్తున్నాయి శుక్రవారం విఐపి శివాలయం పుష్కర ఘాట్ వద్ద దర్శనమిచ్చాయి. కనుమరుగైపోతున్న జాతుల్లో నీటికుక్కలు కూడా ఒకటి అటు భూమి మీద ఇటు నీటిలో ఉ ండగలిగే ఉభయ చరాల్లో నీటికుక్కలు కూడా ఒకటి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నీటికుక్కల ఉనికిని అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఇటీవలే తాజాగా నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి కుక్కలు దర్శనమిచ్చాయి చేపల్ని ఆహారంగా తీసుకుని నీటికుక్కలు జీవనం సాగిస్తుంటాయి. రెండేళ్ళ క్రితం ఒకసారి సాగర్ జలాల్లో నీటికుక్కలను గుర్తించారు. అయితే



ఆతరువాత కాలంలో అవి కనిపించకుండా పోయాయి. తాజాగా సాగర్ జలాల్లో గతంలో కంటే ఎక్కువ సంఖ్యలోనే నీటి కుక్కలు జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు .దీంతో వీటి సంతతి పెరుగుతున్నట్లు స్పష్టమౌతుంది. అంతరించి పోతున్న అరుదైన జాతికావటంతో వీటిని సంరక్షించాలని పర్యాటకులు జంతుప్రేమికులు కోరుతున్నారు.

## అరణ్యం విడిచి రోడ్లపై పరుగులు పెడుతున్న జింకలు

నిడమనూరు,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):

అడవిలో ఉండే వన్యప్రాణులు కాస్తా జనవాసాల మధ్యలోకి వస్తున్నాయి. రోడ్లపై జింకలు పరుగులు పెడుతూ కనిపిస్తున్నాయి. రిజర్వ్ఫారెస్టు సమీప గ్రామాల దగ్గర జింకలు చెంగుచెంగున పరుగులు పెడుతున్నాయి. ఈకో ఫారెస్ట్ అర్బన్ పార్క్లో 10 రోజుల క్రితం 18 జింకలను అధికారులు



వదిలారు. ఈ నెలలో వరసగా తిరుమలయ గట్టు సమీపంలో పంటపొలాలకు జింకలు రాగా వీధి కుక్కలు వెంటపడి రెండు జింకలను హతమార్చాయి. 18 మిగతా 16 జింకలు ఈకో ఫారెస్ట్ అర్బన్ పార్క్ అడవిలో ఉండగా వాటిల్లో ఓ జింక దారి తప్పి రోడ్డు మీదకు వచ్చింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ఫారెస్ట్లో భాగమైన నాగార్జునసాగర్ కోర్ ఏరియాలో నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలో జింకలు తిరుగుతున్నాయి. పైలాన్ కాలనీలో జింకను పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. అటుగా వెళ్తున్న వాహనదారులు కాస్తా జింక పరుగులను తమ మైబెల్ ఫోన్లో బంధించారు. అయితే అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో పాటు సంరక్షణ లోపంతో వన్యప్రాణులు రోడ్డుపైకి వచ్చేస్తున్నాయి. ఏదైనా వాహనం కింద జింక పడితే పరిస్థితి ఏంటీ అని వన్య ప్రాణా సంరక్షకులు ప్రశ్నలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఈ నెల 25 న గురుకుల సిఓఈ సెకండ్ లెవెల్ స్క్రీనింగ్ పరీక్ష: ప్రిన్సిపాల్ వైబి శ్యామలత

తుంగతుర్తి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)

సి ఓ ఈ ( సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ) గురుకులాల్లో ఇంటర్ కాలేజీ ప్రవేశాల కోసం సెకండ్ లెవెల్ స్క్రీనింగ్ పరీక్ష, ఈ నెల 25 వ తేదీ ఆదివారం ఉదయం 10.00 గంటల నుంచి 1.00 గంట వరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని టి ఎస్ డబ్లూ ఆర్



ఎస్ /బాలికల కళాశాల (ఆర్ పి ఆర్ పి) లో ఉంటుందని, పాఠశాల ప్రిన్సిపాల్ వైబి శ్యామలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు సి ఓ ఈ ఫస్ట్ లెవెల్ స్క్రీనింగ్ పరీక్ష కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఈ నెల 4 న వ్రాసారని, పరీక్షలో పాస్ అయినవారు మాత్రమే సెకండ్ లెవెల్ స్క్రీనింగ్ పరీక్ష వ్రాయడానికి అర్హులని తెలిపారు. హాల్ టికెట్లను డబ్లుడబ్లుడబ్లు.టిఎస్డబ్లుఆర్ఈఐఎస్ .కో.ఇన్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. సెకండ్ లెవెల్ లో పాస్ అయిన వారు సిఓ ఈ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరవచ్చని తెలిపారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గంట ముందే చేరుకోవాలని సూచించారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో ఎస్ ఐ ప్రత్యేక పూజలు

**ఎస్ ఐ పెరిక రవీందర్**

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో కొనసాగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో పెన్ పహాడ్ ఎస్ ఐ పెరిక రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని అన్నారు ప్రజలు భక్తి భావము కలిగి దైవ అనుగ్రహత పొందాలని ఆయన అన్నారు. రాష్ట్రస్థాయి



కోలాటం భజన కార్యక్రమాన్ని ఆయన తిలకించారు కోలాటాల పోటీలలో గెలుపు ఓటములను సమానంగా భావించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉ పాధ్యక్షులు మామిడి వెంకన్న, దేవాలయ కమిటీ చైర్మన్ నాతాల వెంకటరెడ్డి, ఆర్తి కేశవులు, కుందూరు వెంకటరెడ్డి, బండి సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, బండి మధుసూదన్ రెడ్డి, షేక్ బేగంజాన్, దేవి రెడ్డి మధుసూదన్ రెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, బండి సుధాకర్ రెడ్డి, వీరస్వామి, మురళి, రామ్ చంద్రు, మాజీ వార్డ్ నెంబర్స్, దేవాలయ కమిటీ మెంబర్స్ గౌరవ సలహాదారులు, స్టీరింగ్ కమిటీ మెంబర్స్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత కు ఘన నివాళి అర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు

భువనగిరి,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి)

శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మరణించిన,సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు లాస్య నందిత,చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన భువనగిరి బిఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యే గా గెలిచి ప్రజల ఆధారభిమానాలు అందుకున్న ఏకైక ఎమ్మెల్యే లాస్య చనిపోవడం బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుఏ వి కిరణ్,బిఆర్ఎస్ భువనగిరి,మండల అధ్యక్షులు జనగాం పాండు,జడ్పీటీసీ సుబ్బారి మళ్ళయ్యా,రచ్చ శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి,అధ్యక్షుడు కొలుపుల అమరేందర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్,అతికం లక్ష్మి నారాయణ,గోమరి సుధాకర్ నక్కల చిరంజీవి,రాచమల్ల రమేష్ తాడెం రాజశేఖర్, సుభాష్ సూరజ్, శివ, అజయ్, అంజద్,రహీమ్,తదితర బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాల కొరకు దరఖాస్తుల గడువు పొడిగింపు

మునగాల ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):

మునగాల ప్రభుత్వ మోడల్ స్కూల్ నందు 2024 -25 సంవత్సరానికి గాను 6 ,7 ,8, 9 ,10 తరగతిలో ప్రవేశాల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు మార్చి 2 తారీకు వరకు గడువు పొడిగించడం జరిగినదని మునగాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.



# విలేకరుల పై దాడులు అమానుషం




**రుద్రూర్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని మండల సమీకృత భవన సముదాయ కార్యాలయంలో విద్యార్థినుల తల్లిదండ్రులు తహసీల్దార్ వెంకటేష్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వార్త సేకరణ కోసం వెళ్ళిన రుద్రూర్ మండల విలేకరుల పై విద్యార్థినుల తల్లిదండ్రులు అనుచిత వ్యాఖ్యలు చేసి, ఫోటోలు తీస్తుండగా వేలేకరుల ఫోన్ లు కింద పడేయటం, దాడి చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ఆరోపిస్తున్నారు. సమాజం కోసం వార్తలు సేకరించే విలేకరుల పై దాడులు చేయడం సరైనా పద్ధతి కాదన్నారు. అనంతరం విలేకరుల పై దాడి చేసిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరులు ఫిర్యాదు చేశారు.

# సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



**రుద్రూర్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులు 40 లక్షల రూపాయలతో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్ మాట్లాడుతూ.. సిసి రోడ్డు నిర్మాణ పనులను పది కాలాల పాటు పదిలంగా ఉండేలా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆమె కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నారోజి గంగారాం, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, విండో చైర్మన్ బద్దం సంజీవ్ రెడ్డి, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుప్పుమంటున్న గంజాయి

– పల్లెల్లో బానిసలవుతున్న యువత



**రుద్రూర్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** గంజాయి మత్తు పల్లెలను కమ్మేస్తోంది. అభం శుభం తెలియని యువకులు మత్తుకు బానిసలవుతున్నారు. తమ బంగారు భవిష్యత్‌ను ఛిద్రం చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రుద్రూర్, వర్ని, కోటగిరి తదితర మండలాల్లో పాన్ షాపుల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్కువ ధరతో ఎక్కువ మత్తు ఇవ్వడంతో యువత గంజాయి వైపునకు ఆకర్షితులవుతున్నారు. యవ్వన దశలోనే మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటూ సర్వం కోల్పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన గంజాయి మత్తు ఇప్పుడు పల్లెలకు విస్తరించి యువతకు సులువుగా లభిస్తుందని, గంజాయి మత్తు గ్రామాల్లోని యువతను పెడుదారుల్లో పడేలా చేస్తుంది. దీంతో పచ్చని కుటుంబాల్లో చిచ్చు పెడుతూ రోడ్డున పడేలా చేస్తుందని పలువురు నివ్వెరపోతున్నారు. పట్టణాల కల్చర్ పల్లెకు చేరడంతో యువత మత్తును ఒక ఫ్యాషన్, ట్రెండ్‌గా బావిస్తున్నారు. భారీగా గంజాయి చేతులు మార్చుతూ చీకటి వ్యాపారాన్ని కొనగిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23 :** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో పరీక్షల్లో విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతమంతమైన వాతావరణంలో పరీక్షలను రాసి, మంచి ఫలితాలను సాధించి, తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాల నుండి బదిలీపై వెళ్లినటువంటి ఉపాధ్యాయులకు, తాజా మాజీ సర్పంచ్ రమేష్ కుమార్ కు సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, గోవర్ధన్, కృష్ణమూర్తి, రమేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# జర పట్టించుకోండి సారూ

– వృధాగా పోతున్న త్రాగునీరు – పట్టించుకునే నాధుడే లేరు



**రుద్రూర్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** పైప్ లైన్ లికేజితో రోడ్డుపై నుండి నీరు వృధాగా పోతున్న కూడా గ్రామ పంచాయితీ అధికారులు పట్టించుకోవడంలేదని, పంచాయతీ పాలనా గాడి తప్పిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని 8 వ వార్డు, కాశీందుల పులి దర్గా వద్ద పైప్ లైన్ లికేజి అవ్వడంతో త్రాగు నీరు రోడ్డు పై నుండి వృధాగా పోతుందని కాలనీవాసులు వాపోతున్నారు. పైప్ లైన్ లికేజీ కావడంతో నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. త్రాగు నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. నీటి పన్నులు చెల్లించాలంటూ ఇళ్ళ వద్దకు వచ్చి పన్నులు వసూళు ళ చేయడంలో ఉన్న శ్రద్ధ పైప్ లైన్ లికేజీ అయ్యి నీరు వృధాగా పోతున్నా కూడా ఎందుకు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య గురించి గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా నిద్రమత్తులో మునిగి తేలుతున్నారని కాలనీవాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ లీకేజీకి మరమ్మతులు చేయించి త్రాగు నీటిని అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్

# పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థుల ఎంపిక



**సిరికొండ,ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో ఈనెల 25 ఆదివారం రోజున పి. యన్. యం. హైస్కూల్ హైదరాబాద్ లోహొజరిగే రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్హొపోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనారని తెలుపుటకు సంతోషిస్తున్నాము.హొ జిల్లాస్థాయిలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో వివిధ విభాగాలలో ఛాంపియన్ షిప్ సాధించిన పాఠశాలకు చెందినహొ విద్యార్థులుహొ టి. శివాని,యన్. కార్తీక, కె.అనన్య పాటిల్, వి. సాద్వి లు అబాకస్ లోహొపి. యశ్వంత్, వి. వైశ్విక, పి. నవ్యశ్రీ లు వేదిక్ మ్యాథ్స్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. ఎంపికైన విద్యార్థులకు నేడు పాఠశాలలోహొ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందిచడమైనది. విద్యార్థులు పటిష్ట ప్రణాళిక, సమయపాలనతో అభ్యాసం చేస్తూ, నైపుణ్యాలను మెరుగుపరుచుకొని రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, రాజు, వనిత, జ్యోతి, సాహితీ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల లక్ష్మీనరసింహారెడ్డి

# చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 23.** శుక్రవారం మాచారెడ్డి గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో కంటి పరీక్షలు నిర్వహించిన వారికి ఎవరికైతే కంటి అద్దాలు అవసరపడ్డాయో వారికి ఈరోజు ముత్యాల లక్ష్మీనరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్సింహారెడ్డి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఎవరికి ఆపరేషన్ అవసరమె వారికి కూడా అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట్ లో పదిమందికి మొదటి విడతగా ఆపరేషన్ చేయించడం జరిగింది. ఈ రోజుల్లో పేదవారిని గుర్తించి ఆపరేషన్లు చేపిస్తూ అవసరమున్న వారికి కంటి అద్దాలు ఇస్తున్న ముత్యాల నరసింహారెడ్డి లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని గ్రామస్తులు వృద్ధులు ధన్యవాదాలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెంజరం నవీన్ రెడ్డి సంతోష్ రెడ్డి రామ్ రెడ్డి రాజిరెడ్డి కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# ఎల్లారెడ్డిలో బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన మాజీ సర్పంచ్లు

– ఏడుగురు తాజా మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీలోకి జంప్

–కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**ఎల్లారెడ్డి ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** లోక్ సభ ఎన్నికల ముందు ఎల్లారెడ్డిలో బీఆర్ఎస్ కు షాక్ తగిలింది. ఎల్లారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు తాజా మాజీ సర్పంచ్లు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వెల్లుట్ల మాజీ సర్పంచ్ గంట రాజేశ్వరి సాయిలు ,రేపల్లెవాడ మాజీ సర్పంచ్ సాయిరాం, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి బాలయ్య, మల్లాయిపల్లి మాజీ సర్పంచ్ ఎల్లయ్య, దాల్మక్కపల్లి మాజీ సర్పంచ్ రవీందర్, సబ్దల్ పూర్ మాజీ సర్పంచ్ నారాయణ, అల్మాజీపూర్ మాజీ సర్పంచ్ మాధవి దత్తు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రశాంతమైన ఎల్లారెడ్డిని కోరుకునే ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజలతోపాటు కాంగ్రెస్ పాలన పట్ల ఆకర్షించుల్తైన ప్రజాప్రతినిధులు కూడా ఇప్పుడు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. అన్నారు అందరిని కడుపున పెట్టుకొని అన్ని రంగాల్లో ముందు ఉంచడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రం చిన్నభిన్నమైంది అన్నారు. అవినీతి, అరాచకం, మోసాలు, కబ్జాలు, బెదిరింపులతో ప్రజలు విసిగిపోయారన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో మరింత మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని విజయాన్ని అందించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. అభివృద్ధి లక్ష్యంగా మనమందరం కాంగ్రెస్ పార్టీలో కలిసిమెలిసి ప్రయాణం సాగించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ అభివృద్ధి కొరకు ఆదయ వనరులను సమకూర్చాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 23.** కామారెడ్డి పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నందున ప్రజలకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించుటకు గాను ఆదాయ వనరులు సమకూర్చుకోవడంపై పాలక మండలి దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం స్తాఖ్అనికా కళాభారతిలో మునిసిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేస్వహానికి అదనపు కలెక్టర్ మను చౌదరి, మునిసిపల్ కమీషనర్ సుజాతలో కలిసిహొజరయ్యారు. ఈ సందర్భంగా 224-25 సంవత్సరానికి రూ . 4228. 11 లక్షల అంచనా బడ్జెట్, 2023-24 సంవత్సరానికి సవరించిన రూ. 3666. 4 లక్షల బడ్జెట్ కు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇందులో పన్నుల రూపేణా రూ. 1295. 90 లక్షలు, అద్దెలు,టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ మార్గాల ద్వారా రూ.. 1368. 21 లక్షలు, డిపాజిట్లు, లోన్స్ ద్వారా రూ. 22 లక్షలు, క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్స్ ద్వారా రూ. 142 లక్షలు వస్తాయని అంచనా వేశారు. ఇందులో జీతాలు,శానిటేషన్,విద్యుత్ బిల్లుకు రో 216. లక్షలు, గ్రీన్ బడ్జెట్ క్రింద రూ 296.లక్షలు ఖర్చు చేయాలనీ నిర్దేశించారు. అదేవిధంగా ఇంజనీరింగ్, టౌన్ లిప్లానింగ్, సాధారానా పరిపాల ఖర్చులు రూ 238.లక్షలు, వార్డు వారీగా చేపట్టిన పనులు, ప్రజోపయోగ పనులకు రూ 22. 33 లక్షలు, డిపాజిట్లు, లోన్ల క్రింద రూ. 22 లక్షలు, నాన్ ప్లాన్ గ్రాంట్ క్రింద రూ 1542 లక్షలు ఖర్చు చేయుటకు రూపొందించిన ప్రణాళికకు సభ ఆమోదం తెలుపుతూ తీర్మానించింది. ఈ సందర్భంగా కలెక్టర్ పాటిల్ మాట్లాడుతూ కౌన్సిలర్లకు ఆయా వార్డుల అభివృద్ధి,,పట్టణ అభివృద్ధి పై పూర్తి అవగాహన ఉండడమే గాక అభివృద్ధి పనులు చేపట్టాలని తాపత్రయపడడం చూస్తుంటే సంతోషముగా ఉందని, మునిసిపల్ బడ్జెట్ తో పాటు ఇతర శాఖల సహకారం, ప్రభుత్వం నుండి ఇతర, గ్రాంట్ల రూపంలో వచ్చే నిధులతో పట్టణంలో మంచినీటి సౌకర్యం తదితర వాటికి ఖర్చు చేస్తామన్నారు. పాలక మండలి కూడా ఆదాయ వనరుల పెంపునకు మార్గాలు అన్వేషించాలని, వాణిజ్య ప్రాంతాలలో యూజర్ చార్జీల ద్వారా , వంద శాతం పన్ను వసూళ్ల ద్వారా ఆదాయ సమకూర్చుకోవచ్చని సూచించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, మంచినీరు వృధా కాకుండా ప్రతి ఒక్కరు కుళాయిలు పెట్టుకునేలా చూడాలని కోరారు. వైకుంఠ ధామాలు వాడుకలో వచ్చే విధంగా చూస్తామని సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.అదనపు కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ పేరంటాలను బట్టి ఇంటి పన్నును హేతుబద్ధికరణ చేయడం, వంద శాతం పన్ను వసూలు చేయడం, జనాభా ప్రాదిపదికకు అనుగుణంగా శానిటేషన్, వాటర్ వర్కర్స్ సిబ్బందిని హేతబద్ధీకరించడం ద్వారా ఆదాయ మార్గాలను మెరుగుపర్చుకోవచ్చని, పాలక మండలిలో చర్చించి నిర్ణయాలు తెగేసుకోవలసినదిగా సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్లు అడిగిన పలు ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు.

## బస్టాండ్ షెడ్

# నిర్మాణం పనులు ప్రారంభం



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23 :** ప్రయాణికులకు మరియు విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు బస్టాండ్ షెడ్డు నిర్మాణ పనులను చేపట్టినట్లు మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని తాహ సిల్దార్ కార్యాలయం చౌరస్తాలో నిజామాబాద్ లయన్స్ క్లబ్ వారి సహకారంతో మినీ బస్టాండ్ షెడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు, ప్రయాణికులకు నీడ కల్పించేందుకే షడ్ నిర్మాణం చేపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, మాజీ సర్పంచ్ వినోద్, గుడ్డు, పోచయ్య, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## స్మృతి మందిరాన్ని

# సందర్శించిన రాజ్యసభ సభ్యుడు



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23 :** శ్రీ కేశవ హెడ్గేవార్ స్మృతి మందిరాన్ని మహారాష్ట్రలోని నాందేడ్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ అజిత్ గోప్ చూడే సందర్శించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కందకుర్తిలో గల త్రివేణి సంగమ గోదావరిని నదిని మరియు ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు శ్రీ కేశవ బలరాం హెడ్గేవార్ జన్మ స్థలాన్ని మరియు స్మృతి మందిరాన్ని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడిని స్థానిక నిర్వాకులు శాలువాతో సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిపై ఉత్కంఠ: ఎవరికి వారే

– మెడికల్ క్యాంపులు ఫ్లెక్సీల ఏర్పాటు

– ఇచ్చిన మాటకు పట్లోళ్ల శేఖర్ రెడ్డి మౌనం


– అయిన శేఖర్ రెడ్డి వైపే అధిష్టానం మొగ్గు




**బాన్సువాడ: ప్రజా జ్యోతి: ఫిబ్రవరి 23** జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్న అభ్యర్థులు.ఎంపీ అభ్యర్థికి నారాయణ్ ఖేడ్ నియోజకవర్గానికి చెందిన పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి.సురేష్ షెట్కార్.గిరిజ షెట్కార్.జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన ఉజ్వల్ రెడ్డి లు దరఖాస్తు చేసుకున్నారు.సురేష్ షెట్కార్ ఉజ్వల్ రెడ్డి లు పలు నియోజకవర్గాల్లో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసుకున్నారు.జుక్కల్ నియోజక వర్గం లో ఎవరికి వారు పోట పోటీగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.ఇది ఇలా ఉండగా పట్లోళ్ల శేఖర్ రెడ్డిని నిలువరించేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు.నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి కి అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కేటాయింపులో షెట్కార్ కి ఎంపీ టికెట్ హామీ ఇచ్చిన నేపథ్యంలో అందుకు కట్టుబడి ఉండేలా పట్లోళ్ల శేఖర్ రెడ్డి పై వత్తిడి చేస్తున్నట్టు గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతుంది.ఏఐసీసీ కమిటీ కర్ణాటక డీకే శివకుమార్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థుల సర్వే నివేదికల్లో ను పట్లోళ్ల శేఖర్ రెడ్డి పేరు తొలగించాలని సర్వే ల్లో శేఖర్ రెడ్డి పేరు లేకుండా చేసేందుకు వత్తిడి తెస్తున్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది.శేఖర్ రెడ్డి ని నిలువరించేందుకు ఢిల్లీ అధిష్టానం టికెట్ హామీ ఇచ్చేసినట్టు చెప్పుకుంటూ ఎవరికి వారే ప్రచారంలో నిమగ్నం అయిపోయారు.కాంగ్రెస్ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా ఎవర్ని నిలుపుతుందో తెలియాలి అంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం

# అందించిన పాఠశాల సిబ్బంది



**పిట్లం ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23** పిట్లం మండల మద్దెల చెరువు గ్రామం లో శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు పర్యటించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల సిబ్బంది కలిసి పాఠశాల కి 3 అదనపు తరగతులు మంజూరు చేయాలని,ప్రహరీ గోడ మరమ్మతులు చేయాలని వినతిపత్రం ఇచ్చారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అతి త్వరలో మంజూరు చేస్తాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి లక్ష్మి, మరియు సిబ్బంది సుకన్య, శోబారాణి, నిర్మల, హాటియ సింగ్ మరియు ఆ ప్రాంత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపాల్ ఠాకూర్ తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఒకరోజు ఉపాద్యాయులుగా తమ బాధ్యతలను తరగతి లో చక్కటి విద్యా బోధన గావించారు. నేటి



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గా మెహవిష్, కలెక్టర్ గా ప్రభాకర్, డిఇఓ గా కీర్తన, డిప్యూటీ డిఇఓ గా నిహారిక, మండల విద్యాధికారి గా అక్షయ మరియు ఉపాద్యాయులు గా హర్ష,సోహెల్, ,నందకిశోర్,నవీన్,కుబేర్,నాగరాజు, లక్ష్మి,నందిని ,సౌమ్య,స్వప్న,పూజ, మిగతా విద్యార్థులు తమ విధులు నిర్వర్తించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు ఉపాద్యాయ వృత్తి గొప్పదనం గురుంచి,మరియు గురువు కు సమాజంలో మంచి గౌరవం కలదు. అన్ని వృత్తులలోకెళ్ళ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదిగా వారు కోయాడారు. అనంతరం మంచి విద్యా బోధన చేసిన విద్యార్థులకు ,పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు పిచ్చయ్య,రాజేశ్వర్ రావు, శివశంకర్,ఇందిర, అర్చన,రాణి,రాధిక పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు

–హాజరైన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23.

ఆంజనేయ స్వామి శివ పంచాయతన ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండలం రాజి పేట గ్రామంలో ఆంజనేయస్వామి వార్షికోత్సవం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు





చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం వార్షికోత్సవాలు చేయటం తో మనుషులకు శుభసంతోషకంగా మారిందన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉంటే ఆరోగ్యం క్షీణించకుండా మనశ్శాంతి లభిస్తుందన్నారు. రెండు రోజులపాటు ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగం గౌడ్, ఉప సర్పంచ్ మాధవి శివ, ముదిరాజ్ సంఘం జిల్లా సభ్యుడు గాండ్ల కృష్ణ, బాంచ నాగభూషణం, గణేష్ గౌడ్, మోహన్ గౌడ్, యాదగౌడ్, అశోక్ గౌడ్ , రాఘవేందర్ ముదిరాజ్, కుమార్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ భక్తులు పాల్గొన్నారు.

## టి ఎస్ ఐ ఐ సి పారిశ్రామిక వాడల్లో బ్లాస్టింగులు మాకు సంబంధం లేదు...

– ఎక్స్ క్లూజివ్ డిపార్ట్మెంట్కు సంబంధం
– ఐల కమిషనర్ తుల్జా నాయక్

మనోహరాబాద్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి )

మనోహరాబాద్ మండలంలో టి ఎస్ ఐ ఐ ఐలా కమిషనర్ తుల్జా నాయక్,పారిశ్రామికవాడలో జరుగుతున్న అక్రమ మట్టి బ్లాస్టింగులు మాకు సంబంధం లేదని తెలిపారు. కలకల్, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కూచారం, తదితర పారిశ్రామిక వాడలో అక్రమంగా తరలించె మట్టి ఓవర్ బ్లాస్టింగ్లు అనుమతులు లేకుండా జరిగే పనులకు టీఎస్ఐఐసీ అధికారులకు సంబంధం లేదని. ప్రజా జ్యోతి విలేకరితో ఐలా కమిషనర్ తుల్జా నాయక్, శుక్రవారం, మాట్లాడారు మనోహరాబాద్ మండలంలో పారిశ్రామికవాడలో జరిగే అక్రమాలకు మాకు సంబంధం లేదని ఐల



కమిషనర్ తుల్జా నాయక్,తెలిపారు. టి ఎస్ ఐ ఐ సి నుంచి కేటాయించిన భూములు మా పరిధి లో అనుమతి తీసుకున్నవి . కొనుగోలు చేసిన భూమి వారు ఏర్పాటు చేసుకున్న షెడ్డు విద్యుత్ రోడ్లు మా బాధ్యత. అంతకు మించి అనుమతి లేకుండా చేసిన పనులకు టీ ఎస్ ఐ ఐ సీ కి సంస్థ కు ఎలాంటి సంబంధం ఉం డదని. ఐల కమిషనర్ తుల్జా నాయక్, ప్రజా జ్యోతి విలేకర్తో తెలిపారు.

# జ్ఞానన్వేషణకు విద్యార్థులు కృషి చేయాలి

## సదస్సులతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం
## సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు ఐక్యరాజ్యసమితి చేసిన సూచనలకు అనుగుణంగా ఉన్నాయని విశ్లేషణ చేసే రెండు రోజుల జాతీయ సదస్సు మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సదస్సు ప్రారంభ సమావేశానికి అతిథిగా సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో బాధ్యతాయుతంగా ఉంటూ జ్ఞానాన్వేషణకై కృషి చేయాలన్నారు. ఇలాంటి సెమినార్లు, వర్క్ షాప్ లు, సదస్సులు విద్యార్థులకు, పరిశోధకులకు ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తాయని తెలిపారు. విద్యార్థులు మార్కుల కోసం పోటీ పడటం మానేసి టాలెంట్ కోసం చదవాలన్నారు. ప్రతిభకు మార్కులు కొలమానం కావన్నారు. ప్రతిభ ఉంటేనే నేటి సమాజంలో మనుగడ ఉంటుందని కనుక మనలో దాగి ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు త్రికరణశుద్ధిగా గురువుకి అంకితభావంతో ఉంటూ విద్యను అభ్యసించాలని సూచించారు. మనకు కేవలం హక్కులు మాత్రమే కాదు బాధ్యతలు కూడా ఉన్నాయన్న సంగతి విస్మరించరాదన్నారు. ప్రపంచంలోని 74% సంపద కేవలం ముగ్గురు దగ్గర మాత్రమే ఉందని ఇది దేశ అభివృద్ధికి ప్రగతికి, మనుగడకి సరి అయింది కాదని అన్నారు. దేశంలో ప్రస్తుతం 21 శాతం మంది దారిద్ర రేఖకు దిగువన నివసిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితులలో స్వయం అభివృద్ధి చాలా సమస్యలకు పరిష్కారమని ఆ దిశగా విద్యార్థుల ప్రయత్నం ఉండాలని అన్నారు.

తాను పూర్వపు మెదక్ జిల్లా ఎనగండ్ల గ్రామవాసినని, జోగిపేట సిద్దిపేట కళాశాలలో చదివి అత్యున్నత స్థాయికి ఎదిగానని ప్రోత్సాహాన్ని అందించారు. ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కే పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం యొక్క పరిరక్షణను ఎలా చేయాలో తెలిపారు. పర్యావరణ అనేది ఎవరి ఆస్తి కాదు. ఇది ఉమ్మడి ఆస్తి. అంటే ప్రజలది అని అర్థం. కనుక పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరి పైన ఉన్నదని తెలుసుకోవాలి. పర్యావరణం పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే ప్రకృతి సృష్టించే విధ్వంసానికి బలి కావాల్సి ఉంటుందని తెలిపారు. నేడు మనం సృష్టించే విధ్వంసం వలన భూతాపం, ఎడారి కరణ పెరిగి, అడవుల క్షీణత పెరిగి , కాలువలు, నదులలో పారిశ్రామిక వ్యర్థాలను వదలడం వలన భూతాపం పెరిగి వాతావరణం లో పెను మార్పులు సంభవిస్తున్నాయి. ఈ మార్పుల వలన అతివృష్టి లేదా అనావృష్టి సంభవిస్తున్నాయన్నారు. దశాబ్దాల కిందట అర్జెంటీనా లోని రియోలో జరిగిన పర్యావరణ సదస్సులో చాలా చర్చ జరిగింది. పర్యావరణం పట్ల బాధ్యత మరింత కోవలసిన అవసరం చాలా ఉంది. లేకపోతే దీనికి ఫలితం రేపటి తరాలు ఎదుర్కోవలసి వస్తుంది అని సూచించారు. నేడు జాతి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పేదరికం, అక్షరాస్యత, నీటి




ఎద్దడి, బాల కార్మికత, ఆకలి అనారోగ్యం, పర్యావరణ అసమతుల్యత, మహిళల అణిచివేత మరియు తీవ్రవాదం ఇవి ప్రగతికి తిరోగమనాలు అని అన్నారు.

సదస్సులో విలువైన పత్ర సమర్పణలు ఉన్నాయని విద్యార్థులు శ్రద్ధతో పాల్గొనగలరని రాజనీతి శాస్త్ర శాఖధిపతి సమీరా నజ్మీన్ సూచించారు. ఈ సదస్సు సమన్వయకర్త డాక్టర్ రాజాగౌడు మాట్లాడుతూ ప్రారంభ సమావేశానంతరం రెండు సమావేశాలు మరియు రేపటి సమావేశంలో నాలుగు సమావేశాలు ఉంటాయని ఈ సదస్సులలో సుమారు 200 పత్రసమర్పణలు ఉంటాయని తెలిపారు. ఈ సదస్సు వలన విద్యార్థులలో పరిశోధనా పద్ధతిని అలవరచడమే సదస్సు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ సదస్సులో ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో కూడా పత్ర సమర్పణ చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, ప్రవీణ్ కుమార్, మహేంద్రుల గణపతి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ తిరుమలరెడ్డి, డాక్టర్ దినకర్, వెంకటేశ్వర్లు, డాక్టర్ వామనమూర్తి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శరత్ రెడ్డి, అన్నపూర్ణ, సుధారాణి, హరిత నిదర్శిని విద్యార్థులు, వివిధ కళాశాల నుండి పత్ర సమర్పణ చేయడానికి విచ్చేసిన పరిశోధకులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్త కుండా చర్యలు

ఐడీఎస్ఎంటీ సమస్య పరిష్కారానికి కృషి

పారిశుద్ధ్యం మెరుగుపర్చా..మున్సిపల్ సమీక్ష

జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

జహీరాబాద్, ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )

మున్సిపల్ పరిధిలో వేసవి లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంబంధిత జిల్లా





మున్సిపల్ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సమావేశ మందిరంలో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించి పలు వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డు లో టైఫాయిడ్ జ్వరం తో చికిత్స తీసుకుంటున్న కోహీర్ మండలం రాజనిల్లి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ బైపీసీ విద్యార్థిని మిస్సి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మిస్సీ టైఫాయిడ్ జ్వరంతో చికిత్స తీసుకుంటూ ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం బోటనీ, జువాలజీ పరీక్షల కోసం సిద్ధం అవుతున్నందుకు అభినందించారు. ఆస్పత్రిలోని ప్రధాన విభాగాలను మంత్రి స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి సూపర్ డెంట్ కు పలు సూచనలు చేశారు. ఏరియా ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ విభాగాన్ని సందర్శించారు. రోగులతో మాట్లాడారు. నిమ్స్ ఆసుపత్రి నెఫ్రాలజీ నిపుణులైన డాక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. డయాలసిస్ విభాగంలో రోగులకు మరిన్ని వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి 5 ఐసియు బెడ్ లను తక్షణం మంజూరు చేశారు. సమీక్ష సందర్భంగా ఐడీఎస్ఎంటీ సమస్య పరిష్కారానికి తీసుకోవలపై సమీక్షించారు. పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపర్చి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పట్టణంలో మురుగు నీటి వ్యవస్థ, పారిశుధ్యం, రోడ్డు మరమ్మతులు, చెత్త డంపింగ్ యార్డు సమస్యల పరిష్కారానికి సుదీర్ఘంగా చర్చించారు. పట్టణంలో వివిధ జంక్షన్ల సుందరీకరణపై చర్చించారు. సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన దుకాణాల తాళాలను కాంట్రాక్టర్ నుంచి కలెక్టర్ చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. జహీరాబాద్ నియోజక వర్గ పర్యటనలో భాగంగా మంత్రి దామోదర రాజనర్సింహ ఝరా సంఘం మండలం బర్దిపూర్ లో రూ. 2.5 కోట్ల జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ బర్దిపూర్ లో ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్డిఓ రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భవిష్యత్తును ముందే చెప్పిన కాలజ్ఞాని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి

బీసీ సంక్షేమ,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మాఘమాసం బహుళ చతుర్దశిన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

మంత్రి నివాసంలో గోడపత్రికలు - కరపత్రాలు ఆవిష్కరణ

కళ్యాణానికి హాజరు కావాలని మంత్రిని ఆహ్వానించిన ఆలయ ప్రధాన అర్చకులు రమేశాచార్యులు

హుస్నాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):

భవిష్యత్తు ను ముందే చెప్పిన కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు అని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామంలోని రామస్వామి గుట్టపైన కొలువై ఉన్న శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాములవారి కళ్యాణం మార్చి 8న శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్రీ స్వామివారి అమ్మవారి కళ్యాణానికి సంబంధించిన గోడపత్రికలు కరపత్రాలను శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయ కార్య నిర్వాహకులు, ఆలయ అర్చకులు కందారపు రమేశాచార్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తో




కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు రమేశాచార్యులు మంత్రి ప్రభాకర్ గౌడ్ ను శాలువాతో సన్మానం చేశారు. మార్చి 8న అంగరంగ వైభవోపేతంగా నిర్వహించే శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ అమ్మవారి కళ్యాణానికి హాజరు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఐసీసీ సభ్యులు, హుస్నాబాద్ గ్రామపంచాయతీ పూర్వ సర్పంచ్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బంక చందు, సీనియర్ న్యాయవాది డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ పూర్వ అధ్యక్షులు డాక్టర్ అక్కు శ్రీనివాస్, కేశవాపూర్ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుడు క్యాషియర్ పెద్ది రవీందర్, ఎండి హసన్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వడ్డేపల్లి వెంకటరమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు వంద శతం ఉత్తీర్ణత సాధించాలి

పాఠశాల ఆవరణలో సివి రామన్ విగ్రహం ఆవిష్కరణ
అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

రాయపోల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):

పట్టుదల, క్రమ శిక్షణ, అంకితభావంతో చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. మండలంలోని బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో సైన్స్ డే






సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని సి.వి.రామన్ విగ్రహావిష్కరణను శుక్రవారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పట్టుదల ఆలోచన క్రమశిక్షణ ఉండాలన్నారు. గొప్ప వ్యక్తులను చూసి ఈర్ష పడకుండా వారు ఎలా ఎదిగారో చూసి నేర్చుకోవాలన్నారు. గతంలో పూర్వీకులకు చదువుకునేందుకు సౌకర్యాలు లేవనీ, ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోనీ చదువుకోవాలని కోరారు. ఉన్నతంగ చదువుకుంటేనే సమాజంలో విలువ గౌరవం ఉంటుందన్నారు. ఇరవై ఏళ్లు కష్టపడితే మరో ఏనాభై ఏళ్లు బాగుపడతారన్నారనీ, సమాజంలో ఉన్నందుకు ఉన్నతమైన చదువు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సైన్స్ స్టాళ్లను అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ పరిశీలించారు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషకం అందించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్యాలు, అతిథులు మంత్రముగ్ధులయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలయ్య, ఎంఈఓ నర్సమ్మ, స్పెషల్ ఆఫీసర్ చంద్రప్రకాష్, ఎంపిటిసి వెంకటయ్య, మాజీ సర్పంచ్ ప్రవీణ్, ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి, ఏటీఎం దుర్గాప్రసాద్ వడ్డేపల్లి ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు మూలం

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :

ప్రతీ ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలని, ద్వి చక్ర వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించాలని, రోడ్డు నిబంధనలను పాటిస్తూ ట్రాఫిక్‌లో పాదచారులకు, వాహన దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలనీ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు. రాజీవ్ రహదారి 35వ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దుద్దెడ టోల్ ప్లాజా మేనేజర్ అశోక్ ఆధ్వర్యం లో వైద్య శిబిరం నిర్వహించారు.



ఉద్యోగులకు కంటి పరీక్షలు, బీపీ,షుగర్ పరీక్షలు, ఉచిత మెడిసిన్, సిపిఆర్ అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన దారుల నిర్లక్ష్యం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనీ, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ఇద్దరికీ మించి ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే వారినే నమ్ముకుని ఉన్న కుటుంబ సభ్యుల పరిస్థితి చాలా క్లిష్ట తరంగా ఉంటుందని, అతి వేగం ఎన్నో అనర్థాలకు దారితీస్తుందనీ, అందుకే నిదానమే ప్రధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, ఆర్ అండ్ బి ఇండిపెండెంట్ ఇంజనీర్ పివి రావు, టోల్ డిజిఎం విజయ్ భాస్కర్ రెడ్డి, ప్లాజా సీనియర్ మేనేజర్ ఎమ్మెస్ వై రావు, మేనేజర్ అశోక్ రెడ్డి, టోల్ సిబ్బంది పబ్బోజు సతీష్, పంజాల శ్రావణ్, 108 సిబ్బంది పైలెట్ పంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణమహోత్సవం

– భారీగా తరలి వచ్చిన శివ స్వాములు, భక్తులు

తాండూరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :- తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో వెలసిన శ్రీమల్లికార్జుస్వామి జాతరఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదిదేవతలు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం రమనీయంగా నిర్వహించారు. ఈ





కళ్యాణ మహోత్సవంలో పార్వతీదేవి తరఫున తాండూరు జెడ్పిటిసి గౌడి మంజుల, వెంకటేశం దంపతులు , పరమేశ్వరుడి తరపున గౌడి సాయి దీపిక, రమేష్ దంపతులు పాల్గొని స్వామివారి కళ్యాణం నిర్వహించారు. వేద పండితులు మడపతి రాజశేఖర్ స్వామి, కిషోర్ పంతులు, విజయ స్వామిల సమక్షంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవ అంగరంగా వైభవంగా కొనసాగింది. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని శివ స్వాములు భారీగా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం స్వామివారిని గ్రామంలోని పురవీధుల గుండా పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదం అందజేశారు. ఇట్టి ఉత్సవాలలో కార్య నిర్వాహక సభ్యులు నర్సిములు మేఘమాల,గౌడి వెంకటేశం,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, హన్మయ్య,యువ నాయకులు జి రాకేష్ గౌడ్, నరేష్, మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు వివేకానంద సంఘం,చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్యం అధిగమించేలా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి): జిల్లాలో హరితహారం లో భాగంగా లక్ష్యాలను అధిగమించేలా మొక్కలు నాటేందుకు అధికారులు పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ తన చాంబర్లో తెలంగాణకు హరితహారం కార్యక్రమ కార్యచరణ ప్రణాళిక పై అధికారులతో ప్రత్యేక సమావేశం





నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హరితహారంలో గత సంవత్సరం ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలలో భాగంగా ఔషధ మొక్కలు నాటేందుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా పెద్ద పెద్ద మొక్కలు సిద్ధం చేసుకోవాలన్నారు . గ్రామాలలో ఖాళీ స్థలాన్ని గుర్తించి గ్రామ పంచాయతీలకు ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పొలాల గట్ల పైన కూడా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్ డిఆర్ డిఓ ఏ. శ్రీనివాస్, పరిశ్రమ శాఖ అధికారి వినయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా గనుల శాఖ అధికారి సామెల్ జాకబ్, ఉద్యానవన శాఖ అధికారి అర్చన, మున్సిపల్ కమిషనర్లు మహమ్మద్ జాకీర్ అహ్మద్, వెంకటయ్య, బలరాం నాయక్, విక్రమ్ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి..!

నందిగామ, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) నందిగామ మండల కేంద్రంలో 20లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమతి, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, శివకుమార్, తడకల జంగయ్య, బోమగళ్ల నరసింహ, అంతయ్య, సుమన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## చౌడాపూర్ మండల రెండు కాంప్లెక్స్ ఉపాధ్యాయుల ఇన్కమ్ టాక్స్ కష్టాలు

చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 23 : చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలో ఉపాధ్యాయుల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2023- 24 కు గాను డిఎ మరియు పిఆర్సి ఏరియర్స్ అమౌంట్ ఇప్పటివరకు ఉపాధ్యాయుల ఖాతాలలో జమ కానందున అతి అమౌంట్ ను ప్రస్తుత ఇన్కమ్ ట్యాక్స్ లో చూపినట్లయితే ఉపాధ్యాయులంతా భారీ మొత్తంలో నష్టపోతామంటూ తమగోడును రెండు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిమ్యా నాయక్ మరియు సరస్వతికి వినతి పత్రాల ద్వారా విన్నవించడం జరిగింది.కానీ రెండు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కచ్చితంగా చూపాలంటూ అల్టిమేటం జారీ చేశారు.దీంతో ఉపాధ్యాయులంతా ఉపాధ్యాయ సంఘాలకు తమ గోడును వెల్లడించుకోగా అందరూ కలిసి శుక్రవారం రోజు మరికల్ మరియు చౌడపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను కలిసి పక్క మండలాలలో డీఏ మరియు పిఆర్సి ఏరియార్స్ వారి ఖాతాలో జమ కాని వారు ఎవరూ కూడా అట్టి అమౌంట్ ను ఐటీ లో చూపడం లేదంటూ విన్నవించుకున్నారు.అందుకని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తమ నిర్ణయాన్ని పునసమీక్షించుకొని రెండు కాంప్లెక్స్ ఉపాధ్యాయుల గత సంవత్సరం మాదిరిగా డిఏ విషయంలో జరిగిన నష్టమును ఇప్పటికీ గత సంవత్సరం కట్టిన ఏడు డిఏల అమౌంట్ ఇంకా ఉపాధ్యాయుల ఖాతాలలో జమ కాలేదు తిరిగి ఈ సంవత్సరం కూడా మళ్లీ పునరావృతం కాకుండా ఎప్పుడైతే ఖాతాలో జమ అవుతాయో అట్టి ఆర్థిక సంవత్సరంలో ఐటీ కట్టుకునే అవకాశం కల్పించాలని విన్నవించడం జరిగింది.ఈ సందర్భంగా వినతి పత్రాలు సమర్పించడంలో యు.టి.ఎఫ్ అధ్యక్షులు రవి,ప్రధాన కార్యదర్శి



చంద్ర శేఖర్,పి.ఆర్.టి.యు అధ్యక్షులు గులాం,ప్రధాన కార్యదర్శి రమేష్ మరియు టి.పి.యు.ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,కాంప్లెక్స్ సెక్రెటరీ నారాయణ,రాజు, జైపాల్అయూబ్, శ్యామ్,సత్యనారాయణ,రషీద్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## 34% మంది మహిళలు పని-జీవితాన్ని సంతులనం చేయలేక పని చేస్తున్న కంపెనీల నుండి నిష్క్రమణ

### ది ఉదైతి ఫౌండేషన్ సెడా అధ్యయనం, ఈ లింగ అసమానతను వెలికితీసింది

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి): ది ఉదైతి ఫౌండేషన్, సెంటర్ ఫర్ ఎకనామిక్ డేటా %డ% అనాలిసిస్ (సెడా) సహకారంతో "ఉమెన్ ఇన్ ఇండియా ఇంక్ హెచ్ఆర్ మేనేజర్స్ సర్వే నివేదికను ఆవిష్కరించింది,ఇది ప్రకటనలకు మరియు వాస్తవాలకు మధ్య గణనీయమైన వ్యత్యాసాన్ని హైలైట్ చేస్తుంది.కార్పొరేట్ భారతదేశంలో లింగ వైవిధ్య కార్యక్రమాలలో ప్రభావవంతమైన డేటాను నడపడానికి గోద్రెజ్ డేఇ ల్యాబ్స్, సెంటర్ ఫర్ ఎకనామిక్ డేటా %డ% అనాలిసిస్, అశోక విశ్వవిద్యాలయం,దస్రా భాగస్వామ్యంతో ది ఉదయి ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడిన ఉమెన్ ఇన్ ఇండియా ఇంక్ సమ్మిట్లో ఈ అధ్యయనం వెల్లడింపబడింది. ఉదాహరణకు, 73% భారతీయ సంస్థలు లింగ వైవిధ్య లక్ష్యాలను నిర్దేశించినప్పటికీ, కేవలం 21% మాత్రమే మద్దతు వ్యూహాలను కలిగి ఉన్నాయి, 55% సంస్థలు మహిళల అభివృద్ధి కోసం లక్ష్యాలను నిర్దేశించగా,కేవలం 37% మంది మాత్రమే నియామకంలో లింగ అసమానతలను పరిష్కరిస్తున్నారు, చట్టపరమైన సమ్మతి అంతరాలు: 59% సంస్థలు తప్పనిసరి అంతర్గత ఫిర్యాదుల కమిటీలు లేవు, 37% ప్రసూతి సెలవు ప్రయోజనాలను అందించడంలో విఫలమయ్యాయి,17.5% మాత్రమే పిల్లల సంరక్షణ సౌకర్యాలను అందిస్తాయి, నియామకంలో లింగ పక్షపాతం: కెరీర్ బ్రేక్లు మహిళల ఎంపిక అవకాశాలను 24 శాతం పాయింట్లు తగ్గిస్తాయి.ఉమెన్ ఇన్ ఇండియా ఇంక్ ప్రాజెక్ట్, ప్రైవేట్ రంగ సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలపై దృష్టి సారించి, ఉత్తమ విధానాలను అవలంబించడం,విధానాన్ని రూపొందించడం,తద్వారా మహిళల నియామకం, నిలుపుదల,అభివృద్ధిని మార్చడం ముఖ్య ఉద్దేశ్యం.ఈ అధ్యయనం ఎఫ్ఎంసిజి, ఫార్మా, రిటైల్, ఐటి సహా వివిధ రంగాలలోని 200 మంది సీనియర్ హ్యూమన్ రిసోర్స్ మేనేజర్లకు ఆన్లైన్ సర్వేలను నిర్వహించింది,తద్వారా ఉద్యోగ స్పెక్ట్రమ్లోని లింగ వైవిధ్య విధానాలు అభ్యాసాల ల్యాండ్స్కేప్ను సమగ్రంగా అర్థం చేసుకుంది.లింగ సమానత్వం, అన్ని లింగాలకు తగిన ప్రాధన్యత గుర్చి మాటల నుండి చర్యల వరకు ఈ కదలికను మరింత ప్రారంభించడానికి, సెంటర్ ఫర్ ఎకనామిక్ డేటా %డ% అనాలిసిస్, అశోక విశ్వవిద్యాలయం,ది ఉదయి ఫౌండేషన్ 'సర్కిల్ ఆఫ్ ఛాంపియన్స్'చొరవను ప్రారంభించాయి.దీని ద్వారా వారి వారి సంస్థలు, రంగాలు,ప్రభావ రంగాలలో లింగ పరివర్తన మార్పును పెంపొందించే ట్రయల్బ్లేజర్ల యొక్క విశిష్ట సమూహాన్ని సూచిస్తాయి.

## ట్రాఫిక్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఎమ్మెల్యే గాంధీ

### ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు తో సమావేశం

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ,సప్త గిరి కాలనీ,భాష్యం స్కూల్ వద్ద ,సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద,ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ,నవోదయ కాలనీ లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారాని కై తీసుకోవాల్సిన




చర్యల పై ఎమ్మెల్యే గాంధీ కార్యలయం లో కూకట్పల్లి ట్రాఫిక్ సి ఐ శ్రీనివాసులు,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు కాలనీ వాసులతో చర్చించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రచించాలని, వాహనాల రద్దీ వలన ఉదయం పూట ,సాయంత్రం పూట రహదారులు నిత్యం రద్దీగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు అని,ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉంది అని,పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,ఉద్యోగులు,ప్రజలు ట్రాఫిక్ వలన నరకయాతన అనుభవిస్తున్నారు,గంటల కొద్దీ రోడ్డు పైన ఉండలసి వస్తుంది అని,ట్రాఫిక్ సమస్య కు వెంటనే పరిష్కారం చూపాలని,ప్రత్యామ్నాయ మార్గాల పై దృష్టి పెట్టాలని,ప్రజలకు సాంత్వన చేకూరేల అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రజలకు ట్రాఫిక్ పైన అవగాహన కలిపించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ,నవోదయ కాలనీ లలో నెలోకన్న ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అవసరం ఉన్న చోట విభాగిణి లు ఏర్పాటు చేయాలని, రోడ్డు మళ్లింపు చర్యలను తీసుకోవాలని,రోడ్డు దాటే వద్ద సూచిక బోర్డులు పెట్టాలని,ప్రజలకు సుఖవంతమైన, ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలిచేయలని,కాలనీ వాసులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అందరి సహకారంతో ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం చూపెట్టవచ్చు నాని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, పలు కాలనీ వాసులు శర్మ, మల్లయ్య ,హర్ష ,రాజీ రెడ్డి, ప్రవీణ్,శివ శంకర్, మదన్ ,సత్యనారాయణ, అల్లురయ్య, స్వరూపనంద్, శ్యామ్ కుమార్,హేమ చందర్,వినోభా,ప్రభాకర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కు భారీ షాక్! కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం

### కుమ్మెర గ్రామ మాజీ సర్పంచ్ పాండు గౌడ్ 200 మంది టిఆర్ఎస్ నాయకులతో కాంగ్రెస్ లో చేరిక

చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి): చేవెళ్లలో టిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. రోజు రోజుకి టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పార్టీ హయాంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అర్హులకు అందజేస్తామన్నారు. రాబోవు






పెరిగిపోతున్నాయి. చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జూలూరి పాండు గౌడ్ తన 200 మంది ముఖ్య అనుచరులతో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి ముడిమ్యల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు.

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజాపాలన అందిస్తున్నారని కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గ్రామ మాజీ ఉపసర్పంచ్ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కావలి శంకర్ యాదవ్ బిజెపి నాయకులు బోనగిరి దర్శన్ జంగయ్య వార్డు మెంబర్లు కుమార్ హుస్సేన్ వెంకటస్వామి వీరేశం పాషా నరహరి శంకరయ్య కృష్ణారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యూనిక్ బర్త్ కేర్ ప్రాక్టీషనర్ సర్టిఫికేట్ కోర్సుకు దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(యూఓహెచ్), ఫెర్నాండెజ్ ఫౌండేషన్ నేతృత్వంలోని బర్త్ కేర్ ప్రాక్టీషనర్(బర్త్ డౌలా) ఆన్లైన్ సర్టిఫికేట్ కోర్సులో ఆసక్తి కలవారు ఈనెల 29వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ డిజిటల్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ రిసోర్సెస్ ప్లాట్ఫారమ్ ద్వారా ఈ ఆన్లైన్ సర్టిఫికేట్ కోర్సు అందించ బడుతుందన్నారు. ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత, ఆంగ్లంలో మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలతో పాటు గర్భిణీ జంటలకు సహాయం చేయాలనే అభిరుచి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు చాలా మంచి కెరీర్ అవకాశాలు ఉన్నాయన్నారు. శిక్షణ అందించే ఫ్యాకల్టీలో ఫెర్నాండెజ్ హాస్పిటల్లో డౌలా సపోర్ట్ సర్వీసెస్ హెడ్ పూజా షెనాయ్, సర్టిఫైడ్ లేబర్ డౌలా విభాగంలో 30 ఏళ్లకు పైగా అనుభవమున్న సెలెస్టినా కావిందర్ ఉన్నారని తెలిపారు. ఇతర పూర్తి వివరాలకు ఫోన్ : 7337320910 నెంబర్ లేదా ఇ-మెయిల్ **doula-course@fernandez.foundation** లో సంప్రదించాలన్నారు.



## ఎన్ఇఐఎహెచ్లో సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలు

### ఆవిష్కరించిన కేంద్ర ఆయుష్ మంత్రి సర్బానంద సోనోవాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : సాంప్రదాయ ఔషధం యొక్క ప్రతి సూత్రీకరణకు శాస్త్రీయతతో రుజువును స్థాపించడానికి మేము ప్రయత్నిస్తున్నామని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమార్గాలు ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. షిల్లంగ్ మౌడియాంగ్డియాంగ్లోని క్యాంపస్లోని నార్త్ ఈస్టర్న్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హోమియోపతి(ఎన్ఈఏఐహెచ్)లో సామర్థ్యాన్ని పెంచడానికి బహుళ ప్రాజెక్టులను ప్రారంభించినట్లు ఆయుష్ హైదరాబాద్



ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఫార్మసీ బిల్డింగ్, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లతో సహా బాహ్య విద్యుదీకరణతో పూర్తి చేసిన పెరిఫెరీ రోడ్తో సరిహద్దు గోడకు శంకుస్థాపన చేసిన సమయంలో గెస్ట్ హౌస్ను ప్రారంభించారు. ఈ సంస్థ ఇప్పటికే ఆయుర్వేదం, హోమియోపతిలో దాదాపు వెయ్యి మంది నిపుణులకు శిక్షణనిచ్చిందన్నారు.

## ఆత్మ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన గోపి ఐఏఎస్

### ఆత్మ రాష్ట్ర అధ్యక్షుడు అదావత్ కృష్ణ నాయక్ వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : తెలంగాణ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ) స్టాఫ్ అసోసియేషన్ యూనియన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్ ను అగ్రికల్చర్ అడిషనల్ డైరెక్టర్ ఐఏఎస్ ఆఫీసర్ గోపి శుక్రవారం ఆత్మ ఎంప్లాయిస్, ఎటిఎం, బిటిఎం, సీపీల సమక్షంలో ఆవిష్కరించినట్లు



తెలంగాణ ఆత్మ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అదావత్ కృష్ణ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా గత 12 సం.లుగా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆత్మలో పనిచేస్తున్న తమకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోవడంతో పాటు ఎలాంటి ఇంక్రిమెంట్, పిఆర్సి ఇవ్వట్లేదని, వ్యవసాయ, అనుబంధ శాఖలతో పాటు ఏఈఓ బాధ్యతలకు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆత్మ ఎంప్లాయిస్ ను మణిపూర్, సిక్కిం రాష్ట్రాల్లో ఏవిధంగా విలీనం చేసుకున్నారో అదే విధంగా తమని కూడా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మ ఉద్యోగులను వ్యవసాయ శాఖలో విలీనం చేసుకోవాలని తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ జనరల్ సెక్రటరీ ఎం.సురేందర్ రెడ్డి, ట్రెజరర్ జ్యోతిలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ అపర్ణ రెడ్డి, సాయి చరణ్, రవీందర్, వినోద్, స్పందన, జయంతి, కిరణ్, ఆత్మ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబు,నేటి నుంచి 5, తారీకు,6 నుంచి 7 తారీకు వరకు శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వేడుకలు మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు,

(ప్రజా జ్యోతి ఫిబ్రవరి23/ తలకొండపల్లి) :తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామంలో వెలసిన శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అతి పురాతమైనది ఈ స్వామి భక్తుల కొంగుబంగారంగా పిలవబడతారు గతంలో ఈ దేవాలయం శిథిలావస్థకు చేరగా పూజారి స్థానికుల దాతల సహకారంతో సర్వ సుందరంగా ఆలయాన్ని నిర్మించారు ఆలయ



ప్రాంగణంలో చూడముచ్చటైన సహదేవ సముద్రం వేచి ఉన్నది కల్వకుర్తి నియోజకవర్గ గ్రామాలకు సహదేవ సముద్రం చూడముచ్చటగా ఒక్క నిర్దర్శనం ఇటు గ్రామాలకు చెందిన దాతల కొంతమంది సహకారంతో మినీ అన్నదాన పత్రాన్ని నిర్మిస్తున్నారని పూజారి శ్రీనివాస్ మూర్తి చర్మ సూచించారు,తేదీ 05-03-2024 మంగళవారం గణపతి పూజ ఆలయ పారాదనలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మహా అభిషేకం ప్రారంభం బుధవారం 06 - తారీకు నాడు శ్రీ అన్నమయ్య సంకీర్తన సంస్కృతిక కార్యక్రమం తదుపరి భజన కార్యక్రమాలు కొనసాగుతాయి 07 తారీఖు గురువారం శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడును అనంతరం అన్నదానం ఉంటుంది బ్రహ్మోత్సవాలకు తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరు స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయపూజారి ధర్మకర్త శ్రీనివాస్ మూర్తి గ్రామ పెద్దలు దాతలు మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దిగ్విజయం చేయాలని పూజారి గ్రామ పెద్దలు దాతలు పేర్కొన్నారు

## కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్‌కి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- టీసీఆర్పీఏ డైరీ ఆవిష్కరించిన 'ఆది' శ్రీనివాస్



**వేములవాడ, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** టీసీఆర్పీఏ డైరీ-2024ని శుక్రవారం వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తన క్యాంపు ఆఫీసులో ఆవిష్కరించారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ కి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిసిఆర్పిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బాలసాని ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి గుడిసె సంతోషి, కోశాధికారి ఎలగందుల నగేష్ కార్యవర్గ సభ్యులు చైతన్య, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



**మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి మండలంలోని కోనరావుపేట, రాజేశ్వర్ రావు పేట గ్రామల్లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాఢీ కృష్ణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర మంత్రులతో మాట్లాడి సంబంధిత శాఖల ద్వారా మరిన్ని నిధులు నియోజకవర్గానికి మంజూరీ చేయించను న్నట్లు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నాయకులు నిధులు మంజూరు కు కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, లక్ష్మణ్, రాహుల్, జగన్, జీవన్, సాయిరెడ్డి, రవి, భూమేష్, గంగరెడ్డి, పరంధాం, స్వామి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫు, కరాటే విద్యార్థులకు ప్రభుత్వ విప్ 'ఆది' అభినందన



**వేములవాడ, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** ఈ నెల 18వ తేదీన హైద్రాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి యుసేఫ్ గూడ స్టేడియం నందు రుద్రమదేవి షాటకన్ డో సెల్ఫ్ డెఫిన్స్ అకాడమీ నిర్వహించిన 4వ నేషనల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్-2024 టోర్నమెంటులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు. అలాగే కౌన్సిలర్ బింగి మహేష్, మాస్టర్ శ్రీనివాస్, ప్రసాద్, సురేష్, విష్ణు, శ్రావణి, లాస్య, లత మాస్టర్స్ లు విద్యార్థులను అభినందించారు. బ్లాక్ బెల్ట్ విభాగంలో విగ్నేష్, అర్ణవ్ ప్రథమ స్థానం గోల్డ్ మెడల్, ప్రసన్య ద్వితీయ స్థానం సిల్వర్ మెడల్ ని, అలాగే పిట్టల లత తృతీయ స్థానం బ్రాండియా మెడల్ ని, కలర్ బెల్ట్స్ విభాగంలో మహితేజ్ సిధాంత్, శరత్ చంద్ర, మన్విత, సంజన, విశ్వతేజ, హిరణ్, సాయి చరణ్, గ్రేష్మిక, సాయి తేజ, శ్రీనిత్య , చైతన్య, జెసిక, రక్ష నిత్యానందిని, అశ్విత, రిష్మిక, ఆగస్య, సాయి, రిత్విక్, రోషన్ హంసిని, రోషిని, అశ్రీత, మనశ్విని, సహస్ర లు ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు.

## ముంపు గ్రామాల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- మత్స్యకారులకు కేజ్ కల్చర్ చేపల పెంపకంపై అవగాహన
- అనుపురంలో కుట్టు శిక్షణ, మిల్లెట్ ఫుడ్ తయారీ ప్రారంభం



**వేములవాడ, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** ముంపు గ్రామాల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల మత్స్యకారులకు కేజ్ కల్చర్ లో భాగంగా రాహు, బొచ్చె, బంగారు తీగ తదితర చేప పిల్లల పెంపకంపై అవగాహన సదస్సును వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అలాగే అనుపురంలోని శాలివాహన సంఘ భవనంలో మొదటి విడుత అనుపురం, రుద్రవరం, కోడుముంజ, చింటల్ ఠాణ గ్రామాల్లో డీఆర్డీఏ సౌజన్యంతో (ఎస్హెచ్జి) మహిళలకు టైలరింగ్ లోని వివిధ మోడల్ లలో అధునాతన ఫ్యాషన్ డిజైనింగ్, మిల్లెట్స్ ఆధారిత ఆహార ఉత్పత్తుల తయారీపై శిక్షణ తరగతులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విప్ ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి హాజరై ప్రారంభించారు. అనంతరం విప్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారులు మత్స్యకారులకు కేజ్ కల్చర్ చేపల పెంపకంపై వీడియో ద్వారా వివరించారు. ఈ యూనిట్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఉందని తెలిపారు. తక్కువ స్థలంలో తక్కువ పెట్టుబడి తో అధిక లాభాన్ని పొందడమే దీని లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం మత్స్యకారులకు కేజ్ కల్చర్ పై అవగాహన కల్పించి, దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముంపు గ్రామాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి కేజ్ కల్చర్ చేపల పెంపకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో చేపల పెంపకంతో లాభాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ముంపు గ్రామాల సమస్యలు త్వరలో పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్య మానేరు ప్రాజెక్ట్ పరిధిలో మొత్తం 1600 మత్స్యకారుల కుటుంబాలు రిజిస్టర్ అయి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మొత్తం 1100 కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందని విప్ వెల్లడించారు. జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ- రాఘవరెడ్డి మాట్లాడారు. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్థికంగా రాణించాలని ఆకాంక్షించారు. ఆనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. చేపల పెంపకం ముంపు గ్రామాల మత్స్యకారులకు సువర్ణ అవకాశమని తెలిపారు. యూనిట్ మొత్తం విలువ రూ. 3 లక్షలని, దానిలో పురుషులకు 40 శాతం, మహిళలకు 60 శాతం సబ్సిడీ ఉందని వెల్లడించారు. గ్రామంలోనే నోడల్ బ్యాంక్ ఆధ్వర్యంలో రేపటి నుంచి శిబిరం ఏర్పాటు చేస్తామని, అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించారు. చేపల పెంపకం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా టూర్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హులందరూ వినియోగించుకోవాలని సూచించారు. మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్, మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాల తయారీ పై 15 రోజులు శిక్షణ ఇస్తారని, ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల దాకా తర్ఫీదు ఉంటుందని వివరించారు. మహిళలకు ఉదయం టిఫిన్, భోజనం, స్నాక్స్ ఉన్నాయని తెలిపారు. శిక్షణ కాలంలో రోజు రూ. 50 ఇస్తారన్నారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. స్కూల్ యూనిఫామ్ లు కూడా వీరి ద్వారా కుట్టించే విధంగా చర్యలు చేపడతామని విప్ తెలిపారు. పేపర్ బ్యాగులు కుట్టిస్తే వేములవాడ ఆలయం, అలాగే పట్టణంలోని దుకాణాల్లో తీసుకునేలా ప్రయత్నం చేస్తామని భరోసా ఇచ్చారు. అనుపురం లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ప్రారంభించారు, మహిళలు శిక్షణ కాలంలో నేర్పించే అంశాలపై దృష్టి సారించాలని కోరారు. మీరందరూ చాలా మందికి ఆదర్శ ప్రాయంగా నిలువాల న్నారు. కార్యక్రమ్మాల్లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, నాబార్డ్ ఏజీఎం మోహన్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖా అధికారి శివప్రసాద్, ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపై డాక్టర్ కవ్వంపల్లి దిగ్భ్రాంతి



**కరీంనగర్, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత (37) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంపై కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి చేశారు. ఈ మేరకు శుక్రవారం సంతాప ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మూడవ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కంటోన్మెంట్ సెగ్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన లాస్య నందిత మూడు నెలలు గడవక ముందే దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. పిన్న వయస్సులోనే రాజకీయ ఆరంగేట్రం చేసి వెనువెంటనే ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందితకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, అయితే ఆమె ఆశలు, ఆశయాలు తీరక ముందే మృత్యు ఒడిలోకి చేరిపోవడం విధి వైచిత్రి అని ఆయన పేర్కొన్నారు. లాస్య మృతికి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నివాళులర్పిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

### నియోజకవర్గంలో సమ్మక్క

## సారలమ్మలను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

- ఘన స్వాగతం పలికిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్
- పరాయి పాలన నుండి విముక్తి పొందిన రోజు
- వనదేవతల అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్రం
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





**సైదాపూర్, ఫిబ్రవరి22( ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని వెన్నంపల్లి లో కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ దేవతలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రోజున దర్శించుకుని,సైదాపూర్ మండల కేంద్రం లో సమ్మక్క సారక్క దేవతల దేవతలను దర్శించుకున్నారు... సమ్మక్క సారలమ్మల దర్శనానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు..అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..వనదేవతల అనుగ్రహంతో నాడు పరాయి పాలన నుంచి విముక్తి లభించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు..చిలుకల గుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దెల మీదకి తీసుకొస్తున్న సమయంలోనే పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టారని పాత రోజులు గుర్తు చేశారు.సమ్మక్క సారలమ్మ దేవతల ఆశీర్వాదంతో ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.జాతరకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా బస్సులు అందుబాటులో ఉంచుతామన్నారు. తెలంగాణలోని మహిళలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ మాజీ జెడ్పిటిసి గుండారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాదండ్ల రాజు కుమార్ మిట్టపల్లి కిష్టయ్య మండల వివిధ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఖనిలో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన




**గోదావరిఖని, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** నరేంద్ర మోడీ ప్రభుత్వ పాశవిక దాడులపై సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆగ్రహం వ్యక్తం చేసింది.శుక్రవారం గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద పైలాన్ చౌరస్తాలో న్యూ డెమోక్రసీ నాయకులు నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే .రాజన్న, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరీ వద్ద కనీస మద్దతు ధర(ఎం ఎస్ పి), ఇతర డిమాండ్ల పై శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్ కాల్పులు జరపడం సిగ్గుచేటని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం జరిపిన పోలీస్ కాలపుల్లో 23 ఏళ్ల శుభకరన్ సింగ్ అనే యువ రైతు మృతి చెందడం,దాదాపు 160 మంది రైతులు గాయ పడటం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కు గాయాలు అయ్యాయని, నిరసనలు చేస్తున్న యువతను, రైతులను దేశ శత్రువులుగా మోదీ ప్రభుత్వం పరిగణించడం సరికాదన్నారు. కార్పొరేట్, ఎం ఎన్ సి, విదేశీ శక్తుల ప్రయోజనాల కోసం రైతులను దోపిడీ చేస్తుందని విమర్శించారు. కాల్పులకు ఆదేశించిన పోలీసు ఉన్నతాధికారిని వెంటనే అరెస్టు చేయాలని, అమరవీరుడు శుభకరన్ సింగ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించి రూ. కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్, ఏ. వెంకన్న, బి. అశోక్, చిలుక శంకర్,ఎం దుర్గయ్య,ఎన్ సీ బాబు, కే. ధర్మేందర్,రాజేశం, నర్సయ్య పాల్గొన్నారు.

## సమ్మక్క సారమ్మను దర్శించుకున్న పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు





**సుల్తానాబాద్ ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండల నీరుకుల్లా తొగర్రాయి గ్రామ లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వనదేవతలను పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శుక్రవారం దర్శించుకున్నారు ఆయన ఎత్తు బంగారం మొక్కును చెల్లించుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ దేవతల అనుగ్రహం ఈ రాష్ట్ర ప్రజల పైన ఉండాలని పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ మినపల ప్రకాష్ రావు. కమిటీ చైర్మన్ చర్లపల్లి నర్సయ్య గౌడ్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ అంతటి అన్నయ్య గౌడ్ సాయిరి మహేందర్ దామోదర్ రావు శ్రీనివాస్ పొన్నం చంద్రయ్య గౌడ్ కోటగిరి రమేష్ గౌడ్ దుగ్యాల సంతోష్ రావు అబ్బాయి గౌడ్ గడ్డం అనిల్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు



**కథలాపూర్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను శుక్రవారం కథలాపూర్ మండల బడుగు బలహీన వర్గాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మొలిగే సుదర్శన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్, సతీష్ గౌడ్, జలంధర్, తిరుపతి గౌడ్, హరీష్ గౌడ్, రంజింత్, గంగాధర్, మోహన్, అంజయ్య, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల టౌన్ సీఐ నటేష్ సస్పెండ్



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ సస్పెండ్ అయ్యారు. అవినీతి క్రైమ్ బర్కింగ్ ఆరోపణల నేపథ్యంలో సీఐ నటేష్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ కార్యాలయం ఉత్తర్వులను వెలువరించింది. అయితే ఇటీవల జరిగిన పోలీస్ అధికారుల బదిలీల్లో మొదట నటేష్ ను ట్రాన్స్ఫర్ చేస్తున్నట్లు ఐజి కార్యాలయం నుంచి ఆర్డర్స్ వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆయన ట్రాన్స్‌ఫర్ ను నిలిపివేస్తూ మళ్ళీ ఉత్తర్వులు వెలువడ్డాయి. తాజాగా సీఐ నటేష్ సస్పెన్షన్ పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### ఆదర్శనగర్

## బాధితులకు గృహోపకరణాల అందజేత



**కరీంనగర్, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ్ నగర్ లో రెనీ హస్పిటల్ ప్రక్కన 20వ తేదీ అగ్నిప్రమాదం జరిగి దాదాపు 17 పూరిళ్లు మంటల్లో కాలిపోయాయి. ఈ సందర్భంగా ఘటన స్థలాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించి, ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని అన్నారు. ఈ మేరకు బాధితులకు కావాల్సిన సామాగ్రి అందజేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్ రావుకి, అంజన్ కుమార్ కి ఆదేశించారు. కాగా పొన్నం ఆదేశం మేరకు బాధితులకు లక్ష రూపాయలు విలువచేసే స్టీల్ రేకులను మాజీ కార్పొరేటర్ నడిపెల్లి అశోక్ రావు, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ తో కలిసి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ భువనగిరి శ్రీనివాస్ హాజరై రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సరిళ్ళ ప్రసాద్, అడ్వకేట్ కొమురయ్య, గౌరిశెట్టి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### రూ.100 కోట్ల నిధులు

## మంజూరు కావడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం

### ఎమ్మెల్యేకు అభినందనలు



**గోదావరిఖని, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.100 కోట్ల నిధులు మంజూరు కావడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.తెలంగాణ పట్టణ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోర్పోరేషన్ లిమిటెడ్ ( టి యు ఎస్ ఐ డి సి) నుంచి నిధులు రావడంలో కీలక పాత్ర పోషించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను ఆ పార్టీ నాయకులు అభినందించారు.శుక్రవారం గోదావరిఖని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కు శాలువా కప్పి సత్కరించారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాతిపెల్లి ఎల్లయ్య,మడిపల్లి మల్లేష్ ,కొప్పుల శంకర్, పార్టీ 27 డివిజన్ అధ్యక్షులు,ఎన్ ఎస్ యూ ఐ పట్టణ అధ్యక్షులు విజయ్, నాయకులు మలెం మధు పాల్గొన్నారు.

## తహశీల్దార్లతో కలెక్టర్ సమావేశం



**సిరిసిల్ల, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తహశీల్దార్లతో శుక్రవారం కలెక్టర్ అనురాగ్ జయంతి సమావేశమయ్యారు. ఓటరు జాబితా, పెండింగ్ కోర్టు కేసులు, మీ సేవ అప్లికేషన్స్, ప్రభుత్వ భూముల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్లతో కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఓటరు జాబితాలో డబుల్, చనిపోయిన వారి ఓటు ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటు హక్కు తొలగింపు పై సమాచారం ఉండాలని, జాబితాలో మరోసారి చూసుకోవాలని సూచించారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉంచవద్దని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ నమోదుపై ఆరా తీశారు. వివిధ ప్రభుత్వశాఖల వద్ద ఉన్న భూముల వివరాలు పక్కాగా, సర్వే నెంబర్లతో సహా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయాక్, పూజారి గౌతమి, సిరిసిల్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్, డీఈఓ రమేష్ కుమార్, టెక్స్ టైల్స్ ఏడీ సాగర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, తహసీల్దార్లు తదితరులు ఉన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో బహుమతి పొందిన ప్రగతి విద్యార్థి

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:

కొత్తగూడెం లోని సింగరేణి ఉన్నతపాఠశాలలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో 120 పాఠశాలలు పాల్గొనగ స్థానిక ప్రగతి విద్యానికేతన్ విద్యార్థి తూము శ్రేయాన్ ద్వితీయ బహుమతి గెలుసుకొని ప్రగతి స్కూల్ కీర్తి పతకాన్ని ఎగరవేశాడు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పాఠశాలలో,పాఠశాల కరెస్పాండంట్ శానికొమ్మ బ్రహ్మారెడ్డి అభినందించారు. ప్రశ్నపత్రం ఎలా వచ్చింది ఎటువంటి ప్రశ్నలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ముందుగా రిజెనా కాన్వెంట్ పాల్వంచ,సారపాక ప్రగతి స్కూల్ రెండూనూ ప్రధమ స్థానం లో ఉండగా తర్వాత నిర్వహించిన పరీక్ష లో ప్రగతి స్కూల్ విద్యార్థి ద్వితీయ బహుమతి గెలుసుకున్నదని తెలియజేసారు.అంతే




కాకుండా ప్రతి విద్యార్థి గవర్నమెంట్ వారు నిర్వహించే ప్రతి టాలెంట్ టెస్ట్ లో పాల్గొనాలని,మొన్న జరిగిన సైన్స్ ఫెయిర్ లో కూడా మన విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్లారని,ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో మెలిగి మీరు చదివిన పాఠశాలకు,మీ తల్లిదండ్రులకు అలాగే మీ ఊరికి మంచి పేరు తేవాలన్నారు.ఈ సందర్భంగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు స్వాతి మరియు బయాలజీ ఉపాధ్యాయురాలు నాగమణి లను అభినందించారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులపై కాల్పులకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**రైతులపై జరిపిన కాల్పులను ఖండించాలి**
**కాల్పుల్లో మరణించిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**
**తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఉకంటి రవికుమార్ డిమాండ్**

ములకలపల్లి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:

ఢిల్లీ నగరంలో ఉద్యమం చేస్తున్నటువంటి రైతులపై కేంద్ర ప్రభుత్వం జరిపిన కాల్పులను ఖండించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై జరిపిన కాల్పులకు



నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. రైతు ఉద్యమంలో మరణించిన రైతుకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చి, విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు గోపగాని లక్ష్మీ నరసయ్య, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, బేతి అమల, రమేష్, భూరం నాగబాబు, మోడె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జమాలపురం, రామన్నపాలెం గ్రామలలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

ఎర్రుపాలెం, ఫిబ్రవరి23, ప్రజాజ్యోతి:

ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధుల నుండి ఎన్ఆర్ఈజీఎస్ నుండి జమలాపురం 5 లక్షలు, రామన్నపాలెం 5 లక్షల కు సీసీ రోడ్డుకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ఎంపీపీ దేవరకొండ శిరీష శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు కడియం శ్రీనివాసరావు, నందిగం సందీప్, గూడేటి



బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస రెడ్డి జిల్లా నాయకులు అనుమోలు కృష్ణారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ బాషా, మధిర నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, ఎస్ టి సెల్ అధ్యక్షులు బాణావత్ శ్రీను, సగ్గుర్తి వెంకట నారాయణ జమాలపురం గ్రామ శాఖ అధ్యక్షులు తలపురెడ్డి వెంకట రామిరెడ్డి, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నన్నపనేని రామారావు, గద్దల జమలయ్య, గద్దల రాబర్ట్, వెంకటరావు, కృష్ణ రెడ్డి, రామన్నపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు నందిగం ప్రభాకర్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ పరిష వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, శేషురెడ్డి కోటారెడ్డి, బొబ్బిళ్ళపాటి బాబురావు, రమేష్, ప్రేమ్ కుమార్, నాగేశ్వరరావు, బలవంతపు ప్రశాంత్, బాబు, వినయ్, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన ఏవో ఉమామహేశ్వర్ రెడ్డి.

కారేపల్లి, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని కోటిలింగాల కట్టు కింద సాగు చేస్తున్న వరి పంటను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కే. ఉమామహేశ్వర్ రెడ్డి రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సుమారు మండలంలో 400 ఎకరాల్లో వరి పంట సాగు చేయగా



ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి గమనించడం జరిగింది. కాండం తలచు పురుగు ఆశించిన వరి దుబ్బులు, పిలకలు, సుడి ఆకు ఎండిపోయి లాగితే సులువుగా ఊడిపోతుంది. కాండము యొక్క భాగంలో పురుగు నష్టపరిచి ఉ ంటుంది. రైతులు ఈ పురుగు ఉధృతి గమనించిన వెంటనే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ అనే మందును ఎకరానికి 400 గ్రాములు చొప్పున 200 లీటర్ల నీళ్లలో కలుపుకొని 10 రోజులు వ్యవధిలోరెండుసార్లు పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా వరి పంటలో జింకులోపలక్షణాలు గమనించడం జరిగింది. జింకులోపం లోపించినటువంటి మొక్కలు ముదురు ఆకులు మీద ఇటుకరాయిరంగ మచ్చలు ఏర్పడతాయి, తుప్పురంగ మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు ఎకరానికి 200 గ్రాముల జింక్ సల్ఫేట్ ని రెండు వందల లీటర్ల నీళ్లు కలుపుకొని పిచికారి చేసుకోవాలి. కావున రైతులు జాగ్రత్తలు పాటించి వరిలో అధిక దిగుబడులు పొందగలని ఆయన తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాపై తాసిల్దార్ పంజా...

ఇసుక స్టాక్ పాయింట్లను సీజ్ చేయనున్న తాసిల్దార్...

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:

మండలంలో అర్ధరాత్రులు ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి నది ప్రాంతం నుండి అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని ఇటీవల సోషల్ మీడియా వేదికగా వస్తున్న వార్తలను పరిగినలోనికి తీసుకొని విలేకరుల సమావేశం నిర్వహించిన బూర్గంపాడు తాసిల్దార్ ముజాహిద్ విలేకరుల సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ బూర్గంపాడు మండలం లో గోదావరి నది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్, లారీ, టిప్పర్ల ద్వారా పగలు రాత్రి అక్రమ ఇసుక రవాణా కొనసాగించినట్లయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్రమ ఇసుక రవాణా కొనసాగించే వారికి హెచ్చరిక జారీ చేసిన తాసిల్దార్ ముజాహిద్ ఈరోజు నుండి జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా కొనసాగించిన గుట్టలు గుట్టలుగా ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకున్నా వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎవరి దృష్టి కైనా అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నట్లు గాని ఖాళీ స్థలాలలో గుట్టలు గుట్టలుగా ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు గాని సమాచారం తెలిసిన అట్టి సమాచారాన్ని రెవెన్యూ డిపార్ట్మెంట్ ఏర్పాటు చెయ్యనున్న వాట్సాప్ గ్రూపులో సమాచారం అందించినట్లయితే ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై అట్టి వాహనంపై ఆ స్థలం యజమానిపై వెంటనే చర్యలు తీసుకోవడమే కాకుండా అట్టి ఇసుకను కూడా సీజ్ చేయడం జరుగుతుందని విలేకరుల సమావేశంలో వెల్లడి చేసిన తాసిల్దార్ మండలంలో గవర్నమెంట్ పరంగా సైడ్ డ్రైనేజీలు రోడ్లు గవర్నమెంట్ కు కట్టడాలు నిర్మిస్తున్నట్లయితే సీజ్ చేసిన ఇసుకను గవర్నమెంట్ రేటు ప్రకారం



అట్టి ఇసుకను వారికి అందించడం జరుగుతుందని తెలియజేశారు.%జూ% ఇకపై అధికారుల మాటలను త్రుణీకరించి అక్రమ ఇసుక కొనసాగిచ్చేనట్లయితే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తాసిల్దార్ ముజాహిద్ హెచ్చరిక జారీ చేశారు.

## ప్రణాళికా బద్దంగా చదువులు కొనసాగించాలి.

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం

ములకలపల్లి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:

విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికా బద్దంగా చదివితే విజయం



స్వతం చేసుకోవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ కళాశాలలో పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ , ఏకాగ్రత పట్టుదలతో చదివితే పాఠ్యాంశాలు గుర్తు పెట్టుకోవడం సులభం అవుతుందన్నారు. పట్టుదల కృషి ఉంటే ఏ విధంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అనే అనేక అంశాలు స్పృశిస్తూ ఉదాహరించిన నిజ జీవిత సంఘటనలు విద్యార్థులను ఆలోచింపజేశాయి . ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కేదారేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడిన తర్వాత సమాజ హితం కోరి సమాజం కోసం తమ వంతు సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం డాక్టర్ జి వీరభద్రం ను లయన్స్ క్లబ్ ఆఫ్ కిన్నెరసాని, మరియు కళాశాల యాజమాన్యం దుశ్శాలువాతో సత్కరించి, మెమొంటోను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి జ్యోతి, లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రేపాక ప్రసాదరావు, క్లబ్ సభ్యులు లయన్ పద్దం నరసింహారావు ( పద్దం బుజ్జి ), జూనియర్ కాలేజ్ లెక్చరర్ లయన్ చంద్రమౌళి, సీనియర్ పాత్రికేయులు శ్రీ అయితా శేషగిరిరావు, కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గోర్ల రాజు, సభ్యులు దాగం శ్రీను, ఉపాధ్యాయిని శిరీష, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షల సౌకర్యాల కల్పనలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి.

ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్




అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

జిల్లాలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 36578 మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 70 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సి.సి.కేమేరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, దుర్వినియోగా లకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్ధారిత సమయంలో ప్రశ్నానా పత్రాలు, జవాబు పత్రాలు అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, ఉదయం 9.00 గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించారాదని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్



వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయ న్నారు. జవాబుపత్రాలను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా చూడాలని తపాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ, పోలీస్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో హైపవర్ కమిటీ డాక్టర్ కి. శ్రీనివాసరావు, మెంబెర్స్ వెంకటేశ్వరరావు, సింహాచలం, వీరభద్రం చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరి చైతన్య కాళాశాల వార్షికోత్సవ వేడుకలు.

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి.

ఖమ్మం పట్టణంలో త్రీ టౌన్ గుట్టల బజార్ గల సిరి చైతన్య



కాళాశాల వార్షికోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ సోమయ్య అధ్యక్షతన నర్తకి థియేటర్ పక్కన ఉన్న ఐరన్ మర్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ లు పాల్గొని విద్యార్థులు ఇంటర్ దశలోనే కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకుంటారని అన్నారు . మరో అతిధి జిల్లా పరిశ్రమల కేంద్ర మేనేజర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించాలని కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు . ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ జిల్లా అధ్యక్షులు కాంతారావు , క్రెడయలు చైర్మన్ కొప్పు నరేష్ , కోఆర్డినేటర్ శశిధర్ రెడ్డి , ఐఐటి మధు , అడ్వకేట్ వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కృతి , క్రీడారంగం కలిగి ఉండాలని క్రమశిక్షణతో మంచి మార్గంలో నడవడం అలవర్చుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కళాశాల సూపర్డెంట్ రామారావు , అధ్యాపకులు రవీందర్ , శ్రీనివాస్ , నరేష్ , శ్రీలత తదితరులు పాల్గొన్నారు




## కూలీల ఆటో బోల్తా

**ఆరుగురుకి తీవ్ర గాయాలు ఇద్దరికి స్వల్ప గాయాలు**
**మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**
**నిర్లక్ష్య డ్రైవింగే ప్రమాదానికి కారణం**

కల్లూరు ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని పెద్దకోరుకొండి,పోచవరం గ్రామాల మధ్య శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో తల్లాడ మండలం కుర్నవల్లి నుండి ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం సత్యాలపాడు మొక్కజొన్న పీకల పనులకు వెళుతున్న కూలీల ఆటో మితిమీగిన వేగంతో డ్రైవింగ్ చేయడంతో అదుపుతప్పి బోల్తా పడింది.ఆటోలో డ్రైవర్ తో సహా 10 మంది కూలీలు ఉన్నారు.6 గురికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి.స్థానికుల సమాచారం





మేరకు కల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.సంగుర్తి కిట్టమ్మ తలకు గాయమై పరిస్థితి విషమంగా ఉంది.సంగుర్తి వెంకయ్య,బండి పద్మ కు తలకు గాయాలయ్యాయి. మల్లారపు భద్రమ్మ కాలు విరిగింది.మల్లారపు ఈశ్వరమ్మ,సూరం ఈశ్వరమ్మ కు స్వల్ప గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు.పొట్ట కూటికోసం కూలి పనులకెళ్ళే కూలీల జీవితాలతో ఆకతాయిగా వ్యవహరించి బాధ్యత రహితంగా డ్రైవింగ్ చేయడంతో కూలీల కుటుంబాలు అర్ధాంతరంగా అధోగతి పాలు అయ్యాయని స్థానికులు గ్రామస్తులు అంటున్నారు.ఎంతోమంది జీవితాలను బలి తీసుకుంటున్న మితిమీరిన వేగం,ఆటోలో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకోకుండా నియంత్రించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక యస్ ఐ యస్ కే షాకీర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రబీ సీజన్లో గా ఎఫ్ సి ఐ వారికి బియ్యం సరఫరా చేయాలని మిల్లర్లను ఆదేశించిన ు అదనపు కలెక్టర్.

ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి.

రబీ 2022-23 సీజన్ కు సంబంధించిన దాన్యం తాలూకు బియ్యం ఎఫ్సీఐ వారికి నిర్ణీత గడువులోగా అందజేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పౌరసరఫరాల అధికారులను, రైస్ మిల్లర్స్ యజమానులను ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో






పౌరసరఫరాల అధికారులు రైస్ మిల్లర్స్ యాజమాన్యంతో పెండింగ్ ధాన్యం సరఫరాపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ 2022-23 సీజన్ నకు సంబదించిన దాన్యం తాలూకా బియ్యం జిల్లాలోని రైస్ మిల్లర్లు ఇప్పటివరకు కేవలం 21% బియ్యంను మాత్రమే సరఫరా చేసియున్నారు అని, మిగతా 79% బియ్యంను ఎఫ్ సి ఏ వారికి త్వరతగతిన సరఫరా చేసేందుకు సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా, ప్రతి మిల్లరు తప్పని సరిగా ప్రతి రోజు వారికి కేటాయించిన దాన్యమును మర పట్టించి ఎఫ్ సి ఐ వారికి బియ్యం సరఫరా చేయవలసినదిగా ఆదేశించారు.

సమావేశం నందు జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల ఉప తహసీల్దార్ సురేందర్, జిల్లా రైస్ మిల్లర్స్ సంగం అధ్యక్ష, కార్యాదర్శులు రాజేశ్వరరావు, నగేష్, పౌర సరఫరాల చెకింగ్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

## 26న తల్లాడలో విజయ సంకల్ప యాత్ర

తల్లాడ, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్)

ఈనెల 26వ తేదీన బిజెపి విజయ సంకల్ప యాత్ర తల్లాడకు చేరుకుంటుందని బీజేపీ రాష్ట్ర నాయకులు తాంద్ర వినోద రావు తెలిపారు. శుక్రవారం తల్లాడలో ఆ పార్టీ సమావేశం మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించి



యాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా నాయకులు డాక్టర్ జి వెంకటేశ్వర్రావు, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, కృష్ణారావు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

గార్ల, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి)
గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో 41రోజుల తిరుపతమ్మ మాల ధరించి నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో దీక్షను పురస్కరించుకొని శుక్రవారం తిరుపతమ్మ దేవాలయం ప్రాంగణంలో వైభవంగా ఇరుముడి



మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ఎంపీటీసీ రాజకుమారి యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్ నాగేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు 15 మంది స్వాములు ఇరుముడి ధరించగా స్వాములకు పూలమాలలు వేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తిరుపతమ్మ నామ శరణు ఘోషలు భజన, సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఇరుముడి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్, మహేష్ ,అశోక్ బిక్షం తదితరులు పాల్గొన్నారు

## లాస్యనందిత మృతితో బిఆర్ఎస్ షాక్

మొదటిపేజీ తరువాయి..

నివాసానికి చేరుకున్న ఆయన ఆమె భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం లాస్య నందిత మాతృమూర్తి, మాజీ ఎమ్మెల్యే సాయన్న సతీమణిని, ఇతర కుటుంబసభ్యులను కేసీఆర్ పరామర్శించారు. అంతకుముందు లాస్య నందిత మరణవార్త తెలియగానే కేసీఆర్ తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తంచేశారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. రోడ్డు ప్రమాదంలో లాస్య నందిత అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమన్నారు. అతిపిన్న వయస్సులో ఎమ్మెల్యేగా నందిత ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. కష్టకాలంలో వారి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లాస్యనందిత
పార్థివదేహాని బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. కార్ఖానాలో నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ కవిత, ఎంపీ కేకే, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, హరీశ్ రావు, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దారం నాగేందర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కార్పొరేటర్ విజయా రెడ్డితోపాటు పలువురు నాయకులు ఆమె భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే లాస్య నందిత ప్రయాణిస్తున్న కారు పటాన్‌చెరూ సమీపంలో ఓఆర్ఆర్‌పై అదుపుతప్పి రెయిలింగ్‌కు ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. సాయంత్రం మారేడుపల్లిలోని శ్మశానవాటికలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించనున్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. లాస్య ఇక లేరనే అత్యంత విషాదకరమైన, షాకింగ్ న్యూస్ తెలుసుకున్నానని చెప్పారు. దాదాపు వారం క్రితమే ఆమెను పరామర్శించానని, అంతలోనే మళ్లీ ప్రమాదానికి గురై మృతి చెందడం బాధాకరమని అన్నారు. చాలా మంచి నాయకురాలిగా ఉన్న యువ శాసనసభ్యురాలిని కోల్పోవడం బీఆర్ఎస్ పార్టీకి తీరని నష్టమని



చెప్పారు. ఈ విషాద సమయంలో ఆమె కుటుంబం, స్నేహితులకు బలం చేకూర్చాలని ప్రార్థించారు. ఈ మేరకు ఆమె కుటుంబ సభ్యులతో ఉన్న ఫోటోలను ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కంటోన్మెంట్ భారాస ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సంతాపం
ప్రకటించారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెదేపా అధినత చంద్రబాబునాయుడు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబసభ్యులను మాజీ మంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. పటాన్‌చెరు ఆస్పత్రికి వెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు.
తండ్రి సాయన్న చనిపోయిన ఏడాదిలోపే లాస్య నందిత మృతి చెందడం దురదృష్టకరం. ఆమె ముందు ఉజ్వల భవిష్యత్తు ఉండగా, విధి మరొకటి తలచింది. లాస్య నందిత కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఆమె శ్రేయోభిలాషులు, స్నేహితుల నుంచి వస్తున్న ప్రేమ, మద్దతు ఆ కుటుంబానికి బలాన్ని చేకూర్చాలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. వారం క్రితమే లాస్యను కలిసి మాట్లాడాం. ఇంతలోనే ఇలాంటి షాకింగ్, దిగ్భ్రాంతికర వార్త వినాల్సి వచ్చింది. ఇలాంటి కష్ట సమయాల్లో లాస్య కుటుంబ సభ్యులకు, మిత్రులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొందిన లాస్య మృతి ఎంతో బాధ కలిగించింది. ఆమె కుటుంబసభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కలిగించాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితెలిపారు. చిన్న వయసులో ఎమ్మెల్యేగా ఎన్నికై.. తన తండ్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న ఆశయాలను ముందుకు తీసుకుపోతూ అందరి మన్ననలు పొందిన నందిత అకాల మృతి తీవ్ర బాధాకరం. ఏడాది క్రితం సాయన్న మరణం, ఇప్పుడు ఆయన కూతురు మృతి చెందడం విచారకరమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. లాస్య.. గొప్ప భవిష్యత్ ఉన్న యువ నాయకురాలు. ప్రజల మద్దతుతో ఎన్నికై ఇలా అకాల మరణం చెందడం ఎంతో బాధాకరం. ఆమె ఆత్మకు శాంతి కలగాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్న వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతినిమాజీ మంత్రి తలసాని ప్రకటించారు. లాస్య ఇంటికి వెళ్లి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లాస్య నందిత మరణం కంటోన్మెంట్ ప్రజలకు, భారాస పార్టీకి తీరని లోటమాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. యువనేత అకాల మరణం బిఆర్ఎస్‌కు తీరన ఇనష్టమని అన్నారు.

## లంబాడీలకు మంత్రి పదవి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి

గులాంగిరి చేసి తెచ్చుకోవద్దు - లడాయి చేసి తెచ్చుకోవాలి

మా వాటా మాకు రావలసిందే - లేకపోతే లంబడిలకు లడాయి కు సిద్ధం చేస్తాం

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ - గుగులోతు భీమా నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి ):
లిఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చింది నా జాతే ఇందిరమ్మ రాజ్యాన్ని ఇంటికి పంపించేది కూడా నా జాతే అలాంటి నా జాతిని అన్యాయం చేయొద్దు అని గుగులోత్ బీమా నాయక్ అన్నారు ఇందిరమ్మ రాజ్యాన్ని తెలంగాణలో బంజారా జాతి తీసుకువచ్చింది అని ప్రతి భారీ సభలో కాంగ్రెస్ వాళ్లు మాట్లాడతా ఉన్నారు కానీ 40 లక్షల మంది ఉన్న బంజారా జాతి బిడ్డలను మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదు.ఎందుకు కించపరుస్తున్నారు.ఎందుకు అవమాన పరుస్తున్నారు ఎందుకు లంబాడి బిడ్డలకు మంత్రివర్గంలో మంత్రి స్థానం కల్పించలేదు.గెలిచిన ఎమ్మెల్యేలు అర్హులు లేరా అని అన్నారు లిటికెట్ ఆశించి టికెట్ రాని వారికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదు లంబాడిలో ఎవరు అర్హులు లేరా గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్ట కాలాల్లో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఆదుకొని పోరాటాలు చేసిన కాంగ్రెస్ పార్టీలో లంబాడీ నేతలు లేరా టిక్కెట్ ఇచ్చే సమయంలో అసలు దరఖాస్తు చేయని వారికి ఇతర పార్టీల నుండి అర్ధగంటలో గంటలో నిమిషంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు. జాతి మొత్తం కాంగ్రెస్ను ఓన్ చేసుకుంది. తక్షణమే బంజారా బిడ్డకు మంత్రి పదవి ఇవ్వకపోతే లంబాడీల లడాయి సభ రాష్ట్రమంతట నిర్వహిస్తామని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ తరపున పిలుపునిస్తాం. బంజారా బిడ్డలు ప్రతి ఒక్కరు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మార్చి మూడవ తేదీన రాష్ట్ర మంతట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖలు రాయాలని అన్ని గిరిజన సంఘాలకు అన్ని లంబాడి



సంఘాలకు ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాం. ముఖ్యమంత్రి తో పాటు గవర్నర్ కి లేఖలు రాయాలని పిలుపునివ్వడం జరిగింది అని రాష్ట్ర కో కన్వీనర్ ఎల్ హేచ్ పి ఎస్ గుగులోత్ బీమానాయక్ అన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కేనా,,,,,??

కష్టకాలంలో పార్టీకి అండగా

మంత్రులతో, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సంబంధాలు

శివంపేట ప్రజాజ్యోతి: మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కేనా అంటూ జోరుగా సాగుతున్న చర్చ కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటూ,ప్రస్తుత మంత్రులతో కాంగ్రెస్ సీనియర్ నాయకులతో సంబంధాలు ఆవుల రాజిరెడ్డి ఆశీర్వాదంతో నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కొడకంచి సుదర్శన్ గౌడ్ దక్కుతుందా,,,,???



రాష్ట్రంలో ప్రస్తుత మార్కెట్ కమిటీ లు నియమిస్తున దశ లో నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీ జనరల్ కావడం తో శివంపేట మండలానికి చెందిన కొడకంచి సుదర్శన్ గౌడ్ ఎన్నో ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీకి కరుడుగట్టినట్టువంటి కార్యకర్త గా పనిచేస్తూ 2009 లో ఎన్ఎస్ యుఐ మండల ప్రెసిడెంట్ గా 2017 లో యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గా 2020 లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ లిమండల అధ్యక్షులు గా పార్టీ కి మండల్ కార్యకర్తల కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శివంపేట మండలంలో మాజీ మంత్రివర్యులు పార్టీని వదిలిపెట్టి వెళ్ళినాక కూడా కాంగ్రెస్ పార్టీ లేదు అనే సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆవుల రాజిరెడ్డి సహాయ సహకారంతో రేడిపల్లి ఆంజనేయులు గౌడ్ ప్రోత్సాహంతో అన్నీ తానై మండలం లో పెద్దదిక్కు గా ఉండి మండలంలో పార్టీని ప్రతి గ్రామ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలకు మేము ఉన్నామ%శీ%టూ భరోసా ధైర్యం ఇచ్చి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసా ఇవ్వడం జరిగింది,ఇలాంటి కార్యక్రమంలో తనతో పాటు తన నాయకులను కార్యకర్తలను అందరిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తూ ముందుకు సాగడం జరిగింది,నర్సాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,రాష్ట్ర నాయకులు చిలుముల సుహాసిని,శేష సాయి రెడ్డి,సోమన గారి రవీందర్ రెడ్డి,తాలూకా నాయకులు పూర్తి సహాయ సహకారాలు పూర్తిగా అందించారు తన కార్యకర్తలు మండల కమిటీ బలంతో ముందుకు సాగుతూ ఈరోజు వరకు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు సేవలు చేయడం జరిగింది,ఏ కార్యక్రమం ఇచ్చినా సక్సెస్ ఫుల్ పనిచేసిన వ్యక్తి గా మంచి గుర్తింపు ఉంది,గత పది సంవత్సరాలుగా అధికారంలో లేకున్న పార్టీని పట్టుకొని కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా పార్టీలో పని చేసుకుంటూ పోతూ తనకు ఓ రోజు వస్తదని నమ్మకంతో ప్రయాణం లో ఏ లోపం లేకుండా పార్టీ కార్యక్రమాలను ముందంజలో ఉంటు,మండలంలో ఏ కార్యక్రమము అయిన ధర్నాలు. రాస్తారోకోల్లలో పాదయాత్రలు పలు కార్యక్రమాలు దళితలు దండోరాలు గజ్వేల్ దళిత దండోరా నర్సాపూర్ నియోజకవర్గ నాయకుల ఆవుల రాజిరెడ్డి ఆశీర్వాదంతో సభాలు విజయవంతం చేయడం జరిగింది,శివంపేట మండలంలో ఈరోజు వరకు కూడా ఒక బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీనీ ఎదిగించిన నాయకుడు గా సుదర్శన్ గౌడ్ కు మంచి పేరు ఉంది ....... కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకెళ్లడం జరిగింది,ఇలాంటి నాయకునికి మంచి పొజిషన్లో చూడాలని తన వెంట ఉన్నటువంటి మండల కమిటీలు నాయకులు కార్యకర్తలు అందరూ కూడా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావాలని కోరుకుంటున్నారు ...సుదర్శన్ గౌడ్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్పించడానికి నర్సాపూర్ నియోజకవర్గ వర్గ ఇంచర్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్.రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి,శేష సాయి రెడ్డి,రవీందర్ రెడ్డి,పార్టీలో ఉన్న ప్రముఖులు పెద్దలు అందరి సహకారం పూర్తిస్థాయిలో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారంగా ఆయన మద్దతుదారులు చర్చించుకుంటున్నారు,కాబట్టి రానున్న రోజుల్లో నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కొడకంచి సుదర్శన్ గౌడ్ దక్కుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ..??

## ఇళ్ల మధ్య మురుగుతో ఈగ దోమలతో ఇబ్బందులు

రోగాల బారిన జనాలు,పట్టించుకోని అధికారులు

జగదేవపూర్,ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి):
ఇళ్ల మధ్య మురుగు కుంట ఈగ దోమలకు నిలయంగా మారింది. దోమల వృద్ధితో చుట్టు ప్రక్కల జనాలు వ్యాధుల బారిన పడుతున్నారు. కుంటను పూడ్చి వేయాలని పలుసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది.
జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో గత కొన్ని దశాబ్దాలుగా ఎస్సి బిస్సి ఇళ్ల మధ్య గుడికుంట ఉంది. గతంలో ఈ కుంట పశువుల దూపతీర్చేగా ఉండేది. వర్షం నీరుతో నిండి నీళ్లు బాగుండేది. రానురాను కుంట పశువులు కూడా నీళ్లు తాగకుండా మురుగు కుంటగా మారింది. పక్కన ఇళ్లల్లో మురుగునీరంతా కుంటలో చేరడం, అలాగే చెత్త చేదారం నిండడం వల్ల ప్రస్తుతం కుంటంతా మురుగుతో పరుచుకుని అధ్వాన్నంగా తయారు అయింది. మురుగు నీరు వల్ల ఈగలు, దోమలు వృద్ధి చెంది ఇళ్లలోకి వస్తున్నాయని, దీంతో రోగాల బారిన పడుతున్నామని చుట్టూ పక్కల ఇళ్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హాయాంలో ఇళ్ల మధ్య ఉన్న పాత బావులను పూడ్చి, కూలీన ఇళ్లను నేలమట్టం చేశారు. ఆ సమయంలో అధికారులు మురుగు కుంటను పూడ్చేందుకు చర్యలు తీసుకోకపోవడం వల్ల మురుగుకుంట అలాగే ఉంది. దీంతో గ్రామ ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గతంలో అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి కుంట పూడ్చి వేసి కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని అదేశించిన అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య వారోత్సావాలను నిర్వహించారు. ఈ సమయంలో గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. కాగా కుంట వద్ద మాత్రం పారిశుధ్య పనులు చేయకపోవడం వల్ల కుంటలో చెత్తచేదారం నిండి కంపు కోడుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు. అధికారులు స్పందించి మురుగు కుంటను పూడ్చి వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎండాకాలం కాబట్టి మురుగుకుంటలో నీరు తగ్గుముఖం పడుతుందని, కుంట పూడ్చివేతకు అనుకూలమని గ్రామస్తులు చెబుతున్నారు. కొంతమంది కుంట ఖాళీ స్థలంలో మట్టి పోసుకుని స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## షరతులు లేని విశ్వాసానికి నిదర్శనం జాగిలాలు: డిజిపి రవిగుప్త

మొయినాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):
ఏ రకమైన షరతులు లేని విశ్వాసానికి జాగిలాలు నిదర్శనమని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) రవి గుప్తా అన్నారు. మొయినాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ (ఐఐటిఏ)లో శుక్రవారం నాడు 23 వ పోలీసు జాగిలాల పాసింగ్ ఔట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి గుప్త ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ జాగిలాలు ఆప్యాయతకు, విశ్వాసానికి ప్రతీకలుగా అభివర్ణించారు. పోలీసులు దర్యాప్తు చేసి చేధించిన కేసులలో జాగిలాల పాత్ర కీలకమని అన్నారు. ఎన్నో కేసుల దర్యాప్తులో జాగిలాలు నిందితులను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించాయని తెలిపారు. పాసింగ్ అవుట్ పరేడ్ లో జాగిలా లు కనబరుస్తున్న ప్రతిభ, క్రమశిక్షణలను చూసి ముగ్ధుడునయ్యానని అన్నారు. ఐఐటిఏ అందిస్తున్న శిక్షణ దేశంలోనే ఎంతో పేరు తెచ్చిందని, వివిధ రాష్ట్రాల పోలీసు అధికారులు తమ రాష్ట్ర జాగిలాలకు శిక్షణ ఇప్పించాలని కోరుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే పలు రాష్ట్రాల జాగిలాలకు ఐఐటిఏ శిక్షణ ఇస్తుందని పేర్కొన్నారు . ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది ఉత్తమ







ప్రతిభ కనబరుస్తూ ఇటీవల జాతీయ స్థాయి డ్యూటీ మీట్ లో పతకాలు సాధించారని ప్రశంసించారు. ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పేరు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ సాధించిన విజయాలలో పోలీస్ జాగిలాలు ప్రశంసాపూర్వక పాత్రను నిర్వహించాయని వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐఐటిఏ సిబ్బంది ఎంతో ప్రగతి సాధించిందని కొనియాడారు. ఐఐటిఏ కృషిని ఇతర రాష్ట్రాల పోలీస్ అధికారులు ప్రశంసించడంలో అతిశయోక్తి లేదని, వారి శ్రమకు ఇది నిదర్శనమని అభివర్ణించారు. భవిష్యత్తులో ఐఐటిఏ సిబ్బంది మరిన్ని విజయాలు సాధించాలని అడిషనల్ డిజిపి ఆకాంక్షించారు. ఇంటర్నెట్ సెక్యూరిటీ వింగ్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ ప్రారంభోపన్యాసం చేస్తూ బీహార్ ,మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి పంపిస్తున్న పోలీస్ జాగిలాలకు ఐఐటిఏ లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 21 జాగిలాలు 28 మంది కేనైన్ హ్యాండర్ల పాసింగ్ అవుట్ పరేడ్లో పాల్గొంటున్నట్లుగా తెలిపారు. ట్రాకర్, స్లిప్పర్ ,అసాల్ట్, నార్కోటిక్ ఫీల్డ్‌లో శిక్షణ కొనసాగిందన్నారు. జాగిలాలలో లాబ్రడార్, జర్మన్ షెఫర్డ్ ,బెల్జియన్, మలినోయిస్ కాకర్ పానియల్ జాతులు ఉన్నాయన్నారు. 2004లో 11 జాగిలాలతో ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం దాదాపు 771 జాగిలాలకు ఇప్పటివరకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన జాగిలాలకు వాటి హండర్లకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జాగిలాలు వివిధ ప్రదర్శనలు ఇచ్చాయి . సెల్యూట్, ఫ్లవర్ బొకే డ్రిల్స్ , ఒబిడియన్స్ , రెఫ్యూజల్ ఆఫ్ ఫుడ్, లగేజ్ సెర్చ్, క్రాస్ వాక్ ,క్రైమ్ సీన్ డ్రిల్, క్యాచ్ ఆఫ్ ఎవిడెన్స్ ప్రదర్శనలు ఇచ్చాయి. ఈ సందర్భంగా డ్రోన్ షో ప్రదర్శన కూడా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన క్రికెట్ గ్రౌండ్ కు డిజిపి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి ఎం రమేష్, ఆర్పి ఎఫ్ ఐజిపీ అరోనా సింగ్ ఠాకూర్, ఆర్పిఎఫ్ డిఐజి ఎస్. జెడ్ ఖాన్, ఇంటెలిజెన్స్ ఎస్పీ భాస్కరన్ , రాజేంద్రనగర్ డిసిపి సి. హెచ్ శ్రీనివాస్, ఐఐటిఏ ఇన్చార్జి ప్రిన్సిపల్ అరవిందరావు, తదితరులు పాల్గొన్నారు.జ

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా .. మహిళా గొంతుకనవుతా

**పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి**
**జీవితాంతం ప్రజా సేవకే అంకితం**
**జడ్పీ చైర్ పర్సన్,చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత పట్నం సునీతారెడ్డి**
**వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సునీతారెడ్డి విస్తృతంగా పర్యటించారు. బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సునితమ్మ మాట్లాడుతూ..మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మహిళా గొంతుక నవుతా" అని వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్,చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత పట్నం సునీతామహేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా నల్లగండ్ల,హైదర్ నగర్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు.రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి సుమారు 500 మందికి పైగా కార్యకర్తలు,నాయకులు సునీతారెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరారు.ప్రజల



ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో



సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.కాంగ్రెస్ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి లో మెజార్టీ సాధించి ఎంపీని కానుకగా ఇస్తామని అన్నారు.ఇక్కడ బీఆర్ఎస్,బీజేపీలు పోటీకి ముందే చతికిల పడిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు.మొదటిసారి శేరిలింగంపల్లి కి వచ్చిన సునీతారెడ్డి కి జగదీశ్వర్ గౌడ్ దంపతులు,కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.తాము ప్రజలకు,మైనార్టీలకు,బడుగు బలహీన వర్గాలకు,ఐటీ ఉద్యోగులకు అండగా ఉంటామని అన్నారు.హాఫీజ్ పెట్ డివిజన్ శాంతి నగరలో నివాసముంటున్న ఐటీ ఉద్యోగిని కోట్ల దీప్తి రెడ్డి తన ఉద్యోగానికి రాజీనామా చేసి సునితమ్మ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు,ఆమె భర్త కోట్ల రజిత్ భార్గావ్ రెడ్డి సైతం కాంగ్రెసులో చేరారు.సునితమ్మ మీద ఉన్న అభిమానం మేరకు,ఆమెకు తనవంతు మద్దతు తెలపడానికి సుమారు 50 అంది మహిళలతో కలిసి కాంగ్రెసులో చేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar,